TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ


సంపుటి : 01 | సంచిక : 223 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, జులై 14, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# మంచి చేయాలనుకునే వారికి స్వాగతం

## ఏపీలో అంతా కలసి అభివృద్ధి చేసుకుందాం

## సేవ చేసేందుకే భగవంతుడు పునర్జన్మ ఇచ్చాడు

## కొలనుకొండలోని హరేకృష్ణ గోకుల క్షేత్రంలో చంద్రబాబు










అమరావతి,జూలై13(పీపుల్స్ మోటివేషన్):

మంచి చేయాలనుకునేవారికి ఇక స్పీడ్ బ్రేకర్లు ఉండవని సీఎం చంద్రబాబు తెలిపారు. గుంటూరు జిల్లా కొలనుకొండలోని హరేకృష్ణ గోకుల క్షేత్రంలో నిర్వహించిన అనంతశేష స్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేంకటేశ్వర ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడ అనంతశేష స్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'మంచి చేసే వారందరికీ ఆంధ్రప్రదేశ్ చిరునామాగా ఉంటుంది. మంచి చేసే వారంతా ఏపీలో ఇక ముందుకు రావాలి. అక్షయపాత్ర స్ఫూర్తితో అతి త్వరలో అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తాం. హరేకృష్ణ సంస్థ దైవసేవతో పాటు మానవ సేవను సమానంగా చేస్తోంది. ఆధ్యాత్మికత ద్వారా వచ్చే మానసిక ఆనందం లేకపోతే ముందుకెళ్లలేం అన్నారు. దైవత్వాన్ని అందరిలో పెంపొందించేలా అక్షయ పాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధుపండిత్ కృషి చేస్తున్నారు. 50 మంది ఐఐటీ పట్టభద్రులు సేవా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయం. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే ఆధ్యాత్మిక సేవలనూ కొనసాగించాలి. వేంకటేశ్వరస్వామి దయతోనే బాంబు పేలుళ్ల నుంచి బయటపడ్డానని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. పేదరిక నిర్మూలన నినాదమే తన లక్ష్యమన్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. ప్రభుత్వంతోపాటు ఇలాంటి స్వచ్ఛంద సంస్థల సహాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తామన్నారు. సమాజానికి ఇంకా ఏదో చేయాలనే ఉద్దేశ్యంతోనే తిరుమల వెంకటేశ్వరస్వామి తనను కాపాడారన్నారు. తాను నమ్మేదేవుడు, ప్రార్థించే దేవుడు వేంకటేశ్వర స్వామి అని మరోసారి తెలిపారు. 2003లో తనపై 23 క్లైమోర్ మైన్స్ బాంబు బ్లాస్ట్ చేయాలని ప్లాన్ చేశారు. అప్పుడు తన ప్రాణాలను కాపాడింది తిరుమల వేంకటేశ్వరుడని గతాన్ని గుర్తు చేశారు. అది ఒక మిస్టరీ అని చెప్పారు.ప్రపంచానికి సేవలందించే అవకాశం కోసమే నాకు తిరిగి ప్రాణభిక్ష పెట్టారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే అందరి నినాదం కావాలి. అక్షయపాత్ర ద్వారా ప్రతిరోజు 22 లక్షల మందికి భోజనం పెడుతున్నారు. అన్న క్యాంటీన్లను చిన్న ఫిర్యాదు లేకుండా అక్షయపాత్ర నిర్వహించిందని చంద్రబాబు తెలిపారు. హరేకృష్ణ సంస్థకు అన్నదానానికి దాతలు రూ.3 కోట్లు విరాళం ప్రకటించారు. పారిశ్రామికవేత్త పెనుమత్స శ్రీనివాస్‌రాజు రూ.కోటి విరాళం అందజేశారు. పూర్ టు రిచ్ స్ఫూర్తితో వంద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు చెప్పారు. హరేకృష్ణ సంస్థకు సక్కు గ్రూపు రూ.కోటి విరాళం, యలమంచిలి కృష్ణమోహన్ గ్రూపు రూ.కోటి విరాళం అందించాయి. శ్రీనివాస్‌రాజు, కృష్ణమోహన్, సక్కు గ్రూప్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక భూముల ధరలు పెరిగాయని తెలిపారు. రాజధాని అమరావతిలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రాన్ని ఏపీ సీఎం చంద్రబాబు సందర్శించి పూజలు చేశారు. గర్భాలయంలో నిర్వహించిన అనంతశేష స్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేంకటేశ్వర ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడ అనంతశేష స్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ పాల్గొన్నారు. అక్షయ పాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధుపండిత్, మంత్రులు నారాయణ, సవిత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు.



# విజయవాడలో భారీ వర్షానికి ట్రాఫిక్ జామ్

కనకదుర్గమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

మరో ఐదు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు

2

# మాదక ద్రవ్యాల నిర్మూలను కృషి చేయాలి

**పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి**

**సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణం**

**స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,జూలై13(పీపుల్స్ మోటివేషన్):

డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించాలి.. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎవరికి వారు సీరియస్‌గా దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జేఎన్టీయూలో స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ఉండే సమస్యలను మనమే గుర్తించి పరిష్కరించుకుంటే దుష్ఫలితాలను నివారించుకోవచ్చు అని సీఎం తెలిపారు. సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణంగా మారింది. పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచితే చాలా సమస్యలను నివారించవచ్చన్నారు. కుటుంబ వ్యవస్థ విచిన్నం కావడమే చిన్నారుల మానసిక బలహీనతలను కారణం. చిన్నారుల మానసిక దృఢత్వానికి ఉమ్మడి కుటుంబం తోడ్పడుతుంది. పిల్లలను మానసికంగా సంసిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. ఇందు కోసం పిల్లలకు సోషల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో సబ్జెక్ట్ నేర్పించడమే కాదు.. మోరల్ పోలీసింగ్ కూడా నేర్పించాలి. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించే వ్యవస్థ ఉండాలని నిర్వాహకులకు సూచించాం. స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవసరం ఎంతో ఉంది. పోలీసులకు సమాచారం చేరవేసేలా వ్యవస్థను తయారు చేసుకుంటే.. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చవచ్చు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసింది. డ్రగ్స్ పై ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది. మీ అన్నగా పిలుపునిస్తున్నా? డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి. ఉద్యమాల గడ్డ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. అన్ని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నానని సిఎం చెప్పారు. మోరల్ పోలీసింగ్‌తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు అని రేవంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్‌లో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రజాప్రతినిధి అనేది అత్యంత పవిత్రమైన బాధ్యత. సమస్యలకు భయపడి పారిపోవద్దు? నిలబడి సమస్యలపై పోరాడాలి. జీవితంలో ఫోకస్‌గా పనిచేయండి.. లక్ష్యాలను సాధిస్తారు. రోజుకు 16 గంటలు మీరు ఎంత ఫోకస్ గా పని చేస్తారో? అది మీ లక్ష్యాన్ని అంత చేరువ చేస్తుంది. మన జీవితం మన చేతుల్లోనే ఉంది? మన జీవితాన్ని ఎలా డిజైన్ చేసుకోవాలో మన చేతుల్లోనే ఉంటుంది. గొప్ప వ్యక్తులు ఎవరూ గొప్ప కుటుంబాల నుంచి రాలేదు. ఎవరూ ఎవరికంటే తక్కువ కాదు అని రేవంత్ పేర్కొన్నారు.

# అమరావతిలో నూతన ఆధ్యాత్మిక ఒరవడి

గోకుల క్షేత్ర నిర్మాణం ఆహ్వానించదగ్గ పరిణామం

మాజీ సిజెఐ జస్టిస్ ఎన్‌వి రమణ



2

# కాళ్లకు దండం పెట్టే సంస్కృతి పోవాలి : చంద్రబాబు

అమరావతి,జూలై13(పీపుల్స్ మోటివేషన్):

కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలని సీఎం చంద్రబాబు తెలిపారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్ చేశారు. 'ఎవరైనా నా కాళ్లకు దండం పెడితే, వారి కాళ్లకు నేను దండం పెడతా. ఇవాళ్టి నుంచి నా కాళ్లకు దండం పెట్టే విధానానికి ఫుల్‌స్టాప్ పెడుతున్నా. తల్లిదండ్రులు, భగవంతుడి కాళ్లకు దండం పెట్టాలి తప్ప నాయకులకు కాదు. నాయకుల కాళ్లకు దండం పెట్టి ఎవరూ తమ గౌరవాన్ని తగ్గించుకోవద్దు. నాయకుల కాళ్లకు ప్రజలు, పార్టీ శ్రేణులు దండం పెట్టొద్దనే సంస్కృతి నా నుంచే ప్రారంభిస్తున్నా' అని సీఎం చంద్రబాబు తెలిపారు. అనంతరం ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు.

# రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య

ప్రతి జిల్లాకు ఇక ఏసీ బస్సు సర్వీసులు

నల్లగొండలో బస్ సర్వీసులు ప్రారంభించిన పొన్నం



2

# ప్రభుత్వం మారింది.. పనులు జాగ్రత్తగా చేయండి

పాలకొల్లు ఆస్పత్రి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నిమ్మల



2

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# అమరావతిలో నూతన ఆధ్యాత్మిక ఒరవడి

### గోకుల క్షేత్ర నిర్మాణం ఆహ్వానించదగ్గ పరిణామం
### మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వి రమణ

**అమరావతి,జూలై13(పీపుల్స్ మోటివేషన్) :**

అమరావతి నగరంలో నూతన ఆధ్యాత్మిక ఒరవడికి శ్రీకారం చుట్టటం శుభసంకేతమని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. దేవాలయాల్లో కూడా రాజకీయాలు చొరబడి, ఆలయాలు నిర్మించకుండా చేసిన ప్రభుత్వాలను మనం చూశామన్నారు. దేవుడు ఉన్నాడు కాబట్టే ఎన్నో అవరాధాలు అధిగమించి గోకుల క్షేత్రం నిర్మాణానికి చంద్రబాబు సారధ్యంలో మార్గం సుగమమైందన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతి, ఆచార వ్యవహారాలను కాపాడటం ఎంతో ముఖ్యమన్నారు. ఇందులో ఇస్కాన్ సంస్థ ముందుండటంతో పాటు ఎంతోమందికి అన్నదానం కూడా చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో అన్నా క్యాంటీన్లను సీఎం చంద్రబాబు ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించడటం శుభపరిణామమని ఎన్వీ రమణ పేర్కొన్నారు. అక్షయపాత్ర ద్వారా గతంలో అన్న క్యాంటీన్లకు ఇస్కాన్ సంస్థ ఎంతో తోడ్పాటునిచ్చిందన్నారు. ఎవరూ అర్థాకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఇస్కాన్ సంస్థ ఎంతోమందికి అక్షయపాత్ర ద్వారా అన్నదానం చేస్తోందన్నారు. అమరావతి నగరంలో నూతన ఆధ్యాత్మిక ఒరవడికి శ్రీకారం చుట్టటం శుభసంకేతమన్నారు. దేవాలయాల్లో కూడా రాజకీయాలు చొరబడి, ఆలయాలు నిర్మించకుండా చేసిన ప్రభుత్వాలను మనం చూశామని పేర్కొన్నారు. దేవుడు ఉన్నాడు కాబట్టే ఎన్నో అవరాధాలు అధిగమించి గోకుల క్షేత్రం నిర్మాణానికి చంద్రబాబు సారధ్యంలో మార్గం సుగమమైందని ఎన్వీ రమణ అన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతి, ఆచార వ్యవహారాలను కాపాడటం ఎంతో ముఖ్యమని ఎన్వీ రమణ పేర్కొన్నారు. అక్షయపాత్ర ద్వారా గతంలో అన్న క్యాంటీన్లకు ఇస్కాన్ సంస్థ ఎంతో తోడ్పాటునిచ్చిందన్నారు. ఎవరూ అర్థాకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఇస్కాన్ సంస్థ ఎంతోమందికి అక్షయపాత్ర ద్వారా అన్నదానం చేస్తోందని ఎన్వీ రమణ పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలపై లోకేశ్ శిక్షణ స్పందన

### మదనపల్లె అధ్యాపకులకు నియామక ఉత్తర్వులు

**అమరావతి,జూలై13(పీపుల్స్ మోటివేషన్) :**

మదనపల్లె బీటీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని గత వైకాపా ప్రభుత్వం ఇబ్బందుల పాల్జేసిందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. 23 నెలలుగా వారికి న్యాయబద్ధంగా అందాల్సిన నియామక ఉత్తర్వులు, జీతాలు ఇవ్వకుండా మానసిక వేదనకు గురి చేశారని మండిపడ్డారు. ఇదే విషయాన్ని ప్రజాదర్బార్‌లో తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. దీంతో కళాశాల విద్యా కమిషనర్ పోలా భాస్కర్‌కు సమస్య పరిష్కరించాలని సూచించినట్లు చెప్పారు. ఆయన ఆదేశాలతో ప్రిన్సిపల్ ఆగమేఘాలపై 32 మందికి నియామక ఉత్తర్వులు అందజేశారని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో వచ్చి తనను కలవాల్సిన అవసరం లేదని లోకేశ్ చెప్పారు. ప్రజల సమస్యలు పూర్తి వివరాలతో తన వ్యక్తిగత మెయిల్ ఐడీకి పంపించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు.

# విజయవాడలో భారీ వర్షానికి ట్రాఫిక్ జామ్

### కనకదుర్గమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు
### మరో ఐదు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు

**విశాఖపట్నం/విజయవాడ,జూలై13(పీపుల్స్ మోటివేషన్):**

విజయవాడ నగరంలోని భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నగరంలో శుక్రవారం నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. దీంతో రోడ్లపై వర్షపు నీరు ఎక్కడిక్కడ నిలిచిపోయింది. దీంతో రోడ్లపై చేరిన వర్షపు నీటిని అధికారులు తొలగిస్తున్నారు. వర్షం కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. మరోవైపు ఆషాడ మాసం కావడంతో ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తుతున్నారు. అమ్మవారికి సారెను సమర్పించేందుకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. భారీ వర్షాల కారణంగా కొండ చర్యలు విరిగి పడతాయనే నేపథ్యంలో ఘాట్ రోడ్‌ను అధికారులు నిలిపివేశారు. కనకదుర్గనగర్ నుంచి భక్తులు సారెను తీసుకెళ్తున్నారు. శుక్ర, శని, ఆదివారాలు వీకెండ్స్ కావడంతో భారీగా భక్తులు తరలివస్తున్నారు. భక్తుల తాకిడితో రోడ్లపైన వాహనలు నిలిచిపోతున్నాయి. ఇంద్రకీలాద్రికి సరైనటువంటి పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో భక్తులు రోడ్లపైనే వాహనాలను నిలిపివేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇకపోతే ఏపీలో పలు చోట్ల కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షానికి కృష్ణా జిల్లా మచిలీపట్నం నీట మునిగింది. శనివారం తెల్లవారుజాము నుంచి మచిలీపట్నంలో భారీ వర్షం కురుస్తోంది. ఈ భారీ వర్షానికి నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. లక్ష్మీటాకీస్ మొదలుకుని కోనేరుసెంటర్ వరకూ ప్రధాన రహదారిలో రెండు, మూడు అడుగుల మేర వర్షపు నీరు ప్రవహించిం దన్నారు. దీంతో నగర ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. వర్షపు నీటిలో వాహనాలు మొరాయించడంతో వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని బయటకు పంపేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇదిలావుంటే మరో ఐదు రోజులు పాటు ఏపీలో వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కోస్తా జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశముందని, రాయలసీమ జిల్లాలో తేలికపాటి వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉత్తర, దక్షిణ కోస్తా జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సిద్ధిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

# రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య

### ప్రతి జిల్లాకు ఇక ఏసీ బస్సు సర్వీసులు
### నల్లగొండలో బస్ సర్వీసులు ప్రారంభించిన పొన్నం

**నల్గొండ,జూలై13(పీపుల్స్ మోటివేషన్):**




రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన బస్సులను ప్రారంభించారు. నల్గొండ–హైదరాబాద్ మధ్య నాన్‌స్టాప్ ఏసీ, 3 డీలక్స్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కొత్తగా 1000 బస్సులు కొన్నామని, మరో 1500 బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. దసరా లోపు నల్గొండ జిల్లాకు 30 ఎక్స్‌ప్రెస్, 30 లగ్జరీ బస్సులు ఇస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం డీఏ ఇచ్చామన్నారు. రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన రూ.200 కోట్లను నెలాఖరులోగా చెల్లిస్తామని తెలిపారు. ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రం నుంచి లగ్జరీ బస్సులు నడుపుతామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఏసీ బస్సులు ప్రారంభిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. త్వరలో నల్గొండ జిల్లాకు మరిన్ని బస్సులు తెస్తామన్నారు. కొత్త బస్సుల్లో నల్గొండకు 100 కేటాయించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వం మారింది...పనులు జాగ్రత్తగా చేయండి

### పాలకొల్లు ఆస్పత్రి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నిమ్మల

**భీమవరం,జూలై13(పీపుల్స్ మోటివేషన్) :**


కూటమి ప్రభుత్వంలో పనులన్నీ నాణ్యతగా జరగాల్సిందేనని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వంద పడకల ప్రభుత్వాస్పత్రిని ఆయన తనిఖీ చేశారు. కొత్తగా చేపట్టిన భవన నిర్మాణ పనుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శ్లాబ్ నుంచి లీకవుతున్న వర్షపునీరు, నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. 'మీ ఇళ్ల నిర్మాణాలు ఇలాగే ఉంటాయా?' అంటూ అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో పనులన్నీ నాణ్యతగా జరగాల్సిందే నన్నారు. అనంతరం పాత ఆస్పత్రిలో రోగుల సమస్యలను మంత్రి నిమ్మల అడిగి తెలుసుకున్నారు. జగన్ ఐదేళ్ల విధ్వంసం ఆస్పత్రి నూతన భవన నిర్మాణాల్లోనూ కళ్లారా కనిపించిందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఏడాదిలో పూర్తి కావాల్సిన పనులు ఐదే÷–ళ్లైనా వైకాపా ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. పనుల పరిస్థితిని కలెక్టర్, వైద్యారోగ్య శాఖ కమిషనర్‌కు ఆయన ఫోనులో వివరించారు. సకాలంలో మిగిలిన పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. అంతకుముందు మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం నరసాపురంలో పర్యటించారు. ముందుగా పట్టణంలోని హోటల్‌లో మంత్రి నిమ్మల రామానాయుడు సాధారణ మనిషిలా శనివారం టిఫిన్ చేశారు. పాలకొల్లు నుండి విజయవాడకు వెళుతుండగా, మార్గమధ్యంలోని నరసాపురం తేజ టిఫిన్ సెంటర్లో కారు ఆపి టిఫిన్ చేశారు. ఆయన రాకతో హోటల్ లో ఉన్న చుట్టుపక్కల ప్రజలు ఆశ్చర్యపోయారు. ఈ క్రమంలోనే పాలకొల్లులో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణానికి ముందే వర్షపునీరు నిల్వ ఉండటాన్ని చూశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ. 12.60 కోట్లతో గత ప్రభుత్వంలో చేపట్టిన కొత్త భవన నిర్మాణ పనుల అస్తవ్యస్త తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవన స్లాబ్ నుంచి లీకేజ్ అవుతున్న వర్షం నీరు, పలుచోట్ల నిల్వ ఉన్న నీరు పరిస్థితులను స్వయంగా చూసిన మంత్రి మీ ఇంటి నిర్మాణాలు ఇదేవిధంగా ఉంటాయా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం మారిందని పనులన్నీ నాణ్యతతో సవ్యంగా జరగాలని ఆదేశించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పాత ఆస్పత్రిలో బాలింతలను పలకరించి శిశువులను ఎత్తుకుని ముద్దాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ 5 ఏళ్ల విధ్వంసం.. అమరావతి, పోలవరంలోనే కాదు, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనుల్లోనూ కనిపిస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో భవన నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా జరిగాయని మంత్రి నిమ్మల ఆరోపించారు.



ప్రారంభానికి నోచుకోకుండానే స్లాబ్ నుంచి వర్షపు నీరు లీకేజీ, నీరు నిల్వ వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో వంద పడకల ఆసుపత్రిగా స్థాయి పెంచి కొత్త భవనానికి రూ. 12.60 కోట్లు మంజూరు చేయించినట్లు మంత్రి చెప్పారు. ఏడాది కాలంలో పూర్తి కావాల్సిన పనులు వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు గడిచిన నేటికీ ప్రారంభం కాలేదు అన్నారు. పనుల పరిస్థితి పై మంత్రి రామానాయుడు ఫోన్ చేసి జిల్లా కలెక్టర్, ఆరోగ్య, వైద్యశాఖ కమిషనర్ దృష్టికి వివరాలను తీసుకెళ్లారు.


# మహిళలపై పెరిగిపోతున్న అత్యాచారాలు

### చిన్నపిల్లల నుండి వృద్ధులు వరకు
### వదలని కామాంధులు
### పసి మొగ్గలపై పశువాంఛ..
### అభం శుభం తెలియని బాలికలే లక్ష్యం
### ఒకరిని హత్య చేసే హక్కు ఎవరు ఇచ్చారు



**పిఠాపురం, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆడది అర్ధరాత్రి నిర్భయంగా తిరగగలిగిన నాడే నిజమైన స్వాతంత్ర్యం అని ఎలుగెత్తిన మహానుభావుడే బతికొస్తే, అర్ధరాత్రి కాదు కదా మిట్ట మధ్యాహ్నం కూడా తిరగలేని నేటి దుస్థితిని చూసి గుండె చెరువైపోతాడు. నీడే పామై కరిచినట్లుగా నమ్ముకున్న వాళ్ళే తోడేళ్లైన సంఘటనలు అడుగడుగునా మనల్ని వెక్కిరిస్తూనే ఉన్నాయి. ఆప్యాయత కుమ్మరిస్తూ తాకే ఆ చేతుల వెనుకున్నది ఆత్మీయతో లేక అవకాశం కోసం ఎదురుచూస్తున్న మృగత్వమో తరచి తరచి నిర్ణయించుకోవలసిన దుస్థితి ఆడపిల్లలకు దాపురించడం మహోన్నత సంస్కృతి మాది అని చెప్పుకునే భారతీయ సమాజానికి సిగ్గుచేటు. వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలు, యువతులు, బాలికలు, చిన్నారుల మీద అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. వావివరుసలు మరచిన కామాంధులు దేశంలో ప్రతి రోజూ ఎక్కడో ఒకచోట అత్యాచారాలకు ఒడిగడుతూనే ఉన్నారు. భూమి మీద మహిళ లేకపోతే సృష్టికి మనుగడే లేదు. తల్లి కడుపులో పడిన నాటి నుంచి కట్టె కాలే వరకు మహిళ తన ఒళ్లు గుల్ల చేసుకొని చేసే సేవకు, శ్రమకు, త్యాగానికి ఈ సమాజం ఏమిచ్చినా రుణం తీరదు. సాంకేతికంగా దేశం ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఆడపిల్లలకు మాత్రం కనీస రక్షణ కరువైంది. మహిళల సంరక్షణ కోసం ఎన్ని చట్టాలు చేసినా అవి 'బురదలో పోసిన పన్నీరు చందంగానే' మారుతున్నాయి. అబంశుభం తెలియని పసిమొగ్గలకు చాక్లెట్లు ఆశచూపి కన్నుమిన్నుగానక తనను కనిపెంచింది ఒక ఆడదే నని మరిచి పశువుల్లా మీదపడి గోళ్ళతో రక్కి రక్కి పంటితో కొరికి కొరికి బాధలకు తాళలేక పసిపిల్ల ఏడుస్తుంటే పైశాచిక ఆనందం పొందుతూ లేడిపిల్ల మాంసాన్ని తినే అడవి జంతువుల కంటే హీనంగా, ఘోరంగా బండకేసి మోదుతూ, పచ్చినెత్తురు తాగే మృఘాల కంటే కూడా నీచంగా చేతులు జోడించి ప్రాదేయపడ్డా కనికరం చూపలేని కఠినాత్ములు ప్రాణం పోయినా కామంతో శవాన్ని పీక్కుతినే రాబందులుల్లా కోరిక తీర్చుకునే మానవమృఘాలను శిక్షించేది ఎవరు? ఏమవుతుందో తెలియని పసిప్రాయాలను దోచుకున్న ఈ కఠినమృఘాలను ఆపేదెవ్వరు? పసిమొగ్గలు కరుడుగట్టిన మృఘాల చేతుల్లో రాలిపోతుంటే కన్న కడుపు ఘోష వినేదెవ్వరు? భూమాత ఈ పాపాత్ముల భారానికి బద్దలైపోతుంది ఇటువంటి మృఘాల వల్ల ఆడపిల్లను కనాలంటే భయం పెంచాలంటే భయం బయటకు పంపాలన్నా భయం పెంచి పెద్దచేసి కంటికి రెప్పలా కాపాడుకుని పెండ్లి చేసి పంపినా వరకట్నం కోసం హింసలు తప్పకపాయె భయం గుప్పిట్లో ఆడపిల్లల జీవితం ఇంకెనాళ్ళీ ఈ భయం ఎటువెళ్తుందీ సమాజం ఎన్ని చట్టాలొచ్చినా మానవ నైజం మారేనా భగవంతుడు మరో అవతారం ఎత్తినా ఈ మానవమృఘాలను శిక్షించేనా ఇకనైనా మేలుకోండి యువతీయువకులారా షడ్గుణాలను వదిలిపెట్టండి ఆడపిల్లలను కాపాడుదాం భయం అనేది లేకుండా చేద్దాం. ఆడపిల్లకు అన్యాయం... అలనాటి నుండీ జరుగుతుందే.... ఈనాడు ఇదేం కొత్తకాదు...సంవత్సరానికి సగటున వేలాది అకృత్యాలు జరుగుతున్నా... లక్షలాది ఆడతల్లులు.... ఆహకారాలు చేస్తున్నా.... నిర్భయలాంటి చట్టాలు ఎన్నున్నా... కఠినాదికఠినంగా శిక్షలేసినా....ఈ అకృత్యాలను ఆపలేకపోతున్నాయి... పట్నం... పల్లె తేడాలేదు... చదువు సందె బేదం లేదు...వయో బేదం అసలేలేదు పరువు మర్యాద కానరాదు... ఆడతనం కనిపిస్తే చాలు...ఒళ్ళంతా కామనేత్రాలే అవుతున్నాయి...కర్కషత్వంతో కామ క్రీడ లో తేలుతున్నాయి.... బడికి వెళ్ళాలంటే భయం బాయికాడికి నడవాలంటే భయం...మార్కెట్ కు వెళ్ళాలంటే భయం...షాపింగ్ చేయాలంటే భయం...సినిమాకు పోవాలంటే భయం... కారణం... తల్లీ... చెల్లీ...తేడాతెలియని పోకిరీలతో భయం...మార్పు ఎక్కడో మొదలవ్వదు... మన ఇంటినుండే మొదలవుతుంది..ముందు నువ్వు మారాలి...నీ పిల్లలకు బుద్దులు నేర్పాలి.. స్త్రీని గౌరవించడం... మననుండే...మన ఇంటినుండే మొదలవ్వాలి...అప్పుడే స్త్రీ నిజమైన స్వేచ్ఛ వాయువును పీల్చగలదు...లేదంటే... ఆడదే తిరగబడితే రక్తచరిత్రలే....మగవాడనే మాట వనిడం తప్ప...జాతిని చూడలేము... పక్కా...అందుకే ఆడది ఆదిశక్తి గా మారకముందే...మగమృగాలు మారాలి... ఇకనైనా మారండి...మీ అమ్మ, అక్క, చెల్లి, కూతురు...ఆడదని మరవకండి... ఆడతల్లిని బ్రతికించండి. నిన్న కాక మొన్న 60 సంవత్సరాల వృద్ధురాలు మీద కొంతమంది కామ పిచాచులు కాటేశారు అదే కాకుండా వరకట్నం వేధింపులు ఇలా సమాజంలో మహిళలకు సరేనా చట్టాలు లేక ఎంతమంది అబలలు బలైపోతున్నారు ప్రస్తుతం టెక్నాలజీ పెరుగుతున్న మహిళలకు ప్రత్యేక స్థానం ఉన్న సమాజం లోసరైన గుర్తింపు లేక ఆడబిడ్డలు బలైపోతున్నారు. స్త్రీ లేకపోతే మనుగడ కష్టం ఒక తల్లిగా చెల్లిగా అక్కగా వదినగా ఇలా చెప్పుకుని పోతే స్త్రీ మూర్తి ఆదిపరాశక్తి అనే విషయం మరవద్దు. ఒకరిని హత్య చేసే హక్కు ఏ చట్టంలో లేదు ఎందుకు చేయాలి!!!! వారి కూడా మనిషే కదా!!! ప్రస్తుతం ఉన్న చట్టాలు ఉన్నప్పటికీ అప్పటి మట్టికే తూతూ మంత్రంగా హడవాడి చేసి వదిలేస్తున్నారు. మానవతా దృకృథంతో ఆలోచించండి మారండి మీతో పాటు అందరిని మార్చండి!! సుజనోభవ సుఖినోభవంతు!!



# అపార్ట్‌మెంట్ నుంచి దూకి యువతి ఆత్మహత్య

**హైదరాబాద్,జూలై13(పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్‌లో దారుణం జరిగింది. మియాపూర్ జనప్రియ అపార్ట్ మెంట్ పై నుండి ఓ యువతి దూకి ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జనప్రియ అపార్ట్ మెంట్‌లో నివసాం ఉంటున్న 25 ఏళ్ల శృతి పై అంతస్తు నుంచి కిందకు దూకింది. దీంతో తీవ్ర రక్తస్రవంతో యువతి కొట్టిమిట్టాడింది. స్థానికులు యువతిని గమనించి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి తీసుకెళ్లే క్రమంలోనే శృతి మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు యువతి మృతిపై కేసు నమోదు చేసుకున్నారు. డిప్రెషన్ కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు భావిస్తున్నారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# నగరంలో మరో భారీ మోసం

### ఉద్యోగాల పేరుతో వసూళ్లు
### బోర్డు తిప్పేసిన జాగృతి కన్సల్టెన్సీ

**హైదరాబాద్,జూలై13(పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్ నగరంలో మరో భారీ మోసం బయటపడింది. ఈమధ్య కాలంలో కొందరు దుండగులు నిరుద్యోగుల్ని టార్గెట్ చేసుకొని భారీ మోసాలకు పాల్పడుతున్నారు. మంచి జీతాలిచ్చే పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ శఠగోపం పెడుతున్నారు. వారిని నమ్మించేందుకు.. ఫేక్ కంపెనీలను సైతం సృష్టిస్తున్నారు. తీరా తమ చేతికి డబ్బులందాక.. బోర్డు తిప్పేస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి మోసమే తాజాగా హైదరాబాద్‌లో వెలుగు చూసింది. ఉద్యోగాల పేరుతో యువత నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి, ఓ కన్‌స్టలెన్సీ సంస్థ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. జూబ్లీహిల్స్ లో జాగృతి కన్‌స్టలెన్సీ పేరుతో ఓ ఐటీ కంపెనీ ఉంది. ఉద్యోగాలు ఇస్తాం.. ఉద్యోగాలు ఇప్పిస్తాం అంటూ భారీ ఎత్తున డిజిటల్ అండ్ సోషల్ మీడియాలో ప్రచారం చేసింది. నమ్మిన నిరుద్యోగులు కంపెనీకి పోటెత్తారు. ఇక్కడే తన కుట్రను అమలు చేసింది జాగృతి కన్‌స్టలెన్సీ. ఉద్యోగం ఊరికే రాదు.. 2 లక్షల రూపాయల డిపాజిట్ చేయాలని కండీషన్ పెట్టింది. ఐటీ కంపెనీ.. ఐటీ కంపెనీలో ఉద్యోగం కదా అని.. 12 వందల మంది నిరుద్యోగులు.. తలా 2 లక్షల రూపాయలు కట్టారు. 2 లక్షలు కట్టినోళ్లకు ఫేక్ ఆఫర్ లెటర్స్ తో ఉద్యోగాలు ఇచ్చింది.. ఆఫీసుల్లో సీట్లు కూడా ఏర్పాటు చేసింది. కాకపోతే జీతాలు మాత్రమే ఇవ్వలేదు.. మూడు నెలలుగా జీతాలు ఇవ్వక పోవటంతో కంపెనీని నిలదీశారు ఉద్యోగులు. జీతాలు అయినా ఇవ్వండి లేదంటే మేం కట్టిన 2 లక్షల రూపాయలు అయినా తిరిగి ఇవ్వండి అంటూ డిమాండ్ చేశారు. పరిస్థితులు చేయిదాటి పోవటంతో.. రాత్రికి రాత్రి బోర్డు తిప్పేసింది జూబ్లీహిల్స్ లోని జాగృతి కన్‌స్టలెన్సీ. మొత్తం 12 వందల మంది నుంచి 24 కోట్ల రూపాయలను జాగృతి కన్‌స్టలెన్సీ డైరెక్టర్ జగదీశ్ వసూలు చేసినట్లు చెబుతున్నారు బాధిత నిరుద్యోగులు. ఇప్పుడు ఆఫీసుకు తాళాలు వేసి వెళ్లిపోయారని.. కంపెనీ మోసం చేసిందంటూ పోలీస్ కంప్లయింట్ ఇచ్చారు. కొన్నాళ్ల క్రితం హైదరాబాద్‌లో జాగృతి కన్‌స్టలెన్సీ పేరుతో ఒక ప్రైవేట్ కంపెనీ వెలిసింది. ఈ సంస్థకు ఆకుల జగదీశ్ అనే వ్యక్తి డైరెక్టర్. తమకు రూ.2 లక్షలు చెల్లిస్తే చాలు.. తామే ట్రైనింగ్ ఇప్పించి, మంచి జీతాలు ఇచ్చే సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆ కంపెనీ నమ్మించింది. ఆ ఆఫీస్ చూడ్డానికి ఎంతో అట్రాక్టివ్‌గా ఉండటం, కొందరు ఉద్యోగులు కూడా ఉండటం చూసి.. నిరుద్యోగులు ఎగబడ్డారు. వాళ్లు చెప్పినట్లేగానే రూ.2 లక్షలు ఇచ్చారు. ఇలా మొత్తం 1200 మంది నుంచి రూ.2 లక్షలు చొప్పున.. రూ. 24 కోట్ల వరకూ వసూలు చేసింది. అయితే.. రోజులు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకపోవడం, ఆ సంస్థలో పని చేసే ఉద్యోగులగూ జీతాలు ఇవ్వకపోవడంతో.. అందరూ ప్రశ్నించడం మొదలుపెట్టారు. ఇప్పుడు ఆ కంపెనీ బోర్డు తిప్పేసింది. అందులో పని చేసే ఉద్యోగులతో పాటు డబ్బులిచ్చిన నిరుద్యోగులు ఆ కంపెనీ వద్దకు వెళ్ల చూడగా.. దానికి తాళాలు వేసి ఉన్నాయి. దీంతో తాము మోసపోయా మని గ్రహించి.. బాధితులు లబోదిబోమంటూ రోదిస్తున్నారు. పోలీసులను ఆశ్రయించి, తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో.. ఈ వ్యవహారంపై అధికారులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న జాగృతి కన్‌స్టలెంట్ డైరెక్టర్ జగదీశ్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇదే సమయంలో.. ఇలాంటి మోసపూరిత సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుడ్డిగా డబ్బులు ఇవ్వొద్దని సూచిస్తున్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం । జులై । 14 । 2024



# మైనార్టీ హక్కుల పరిరక్షణ ప్రెసిడెంట్గా సయ్యద్





**బేతంచర్ల, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-**

నియోజకవర్గంలోని బేతంచర్ల మండల కేంద్రమైన బయట పేట కు చెందిన టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ ఇద్రుష్ భాష ను మండల మైనార్టీ హక్కుల పరిరక్షణ ప్రెసిడెంట్గా ఆ సమితి అధ్యక్షుడు మహమ్మద్ ఫరూక్ సుబ్లి నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎన్నికైన సయ్యద్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత అరాచక ప్రభుత్వంలో టిడిపి, మైనార్టీ నాయకులపై దాడులు అక్రమ కేసులు పెరిగిపోయి నలిగిపోయారని ,పున:పరిశీలన చేసి వాటిని అన్నింటిని ఎత్తివేయాలని,అలాగే ముస్లిం మైనార్టీల హక్కులను పరిరక్షించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావును కోరినట్లు తెలిపారు. ఈ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షునితోపాటు వైస్ ప్రెసిడెంట్ గా షేక్ అబ్దుల్ సలాం సెక్రెటరీగా షేక్ మహబూబ్ అలీ వైస్ సెక్రెటరీగా అంజాద్ భాషను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

# కర్నూలు రైల్వేస్టేషన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం





**రైల్వేస్టేషన్ లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..**
**కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు, జులై 13 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు రైల్వేస్టేషన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. ఎం.పి హోదాలో మొదటి సారి రైల్వేస్టేషన్ ను సందర్శించిన ఆయన..స్టేషన్ మేనేజర్ శేషఫణి తో కలిసి రైల్వేస్టేషన్ ను పరిశీలించారు.. అనంతరం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద చేపడుతున్న పనులను తనిఖీ చేసి, పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్భంగా రైల్వే ఉద్యోగుల హెచ్.ఆర్.ఏ ను 10 శాతం నుంచి 20 శాతానికి పెంచాలని, అలాగే కర్నూలు నుంచి విజయవాడ కు ప్రత్యేక రైలును వేయాలని అధికారులు ఎం.పిని కోరారు.. ఆనంతరం ఎం.పి నాగరాజు మాట్లాడుతూ రైల్వేస్టేషన్ లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, కేంద్ర మంత్రులు తో చర్చించి వాటిని పరిష్కరిస్తానన్నారు.. ఇక ప్రజలు రైల్వే సేవలను వినియెగించుకోవాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమంలో స్టేషన కమర్షియల్ ఇన్స్పెక్టర్ మునాజీ రావు, సర్వీస్ ఇంజినీర్ శివ తదితరులు పాల్గొన్నారు..

# అంబేడ్కర్ ఇచ్చిన రాజ్యాంగ అస్త్రమే ఓటుహక్కు!

**పాలకులు ఇది మరిస్తే దండన తప్పదు**
**రాష్ట్రస్థాయి సదస్సులో ప్రముఖ పత్రికా సంపాదకులు సతీష్ చందర్**

**గుంటూరు, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-**

చరిత్ర నిద్రా సముద్రం నుంచి పెను తుపానులా లేవగల అస్త్రం రాజ్యాంగమనేది ఒకటుందనే విషయాన్ని పాలకులు, ప్రజలు మరువరాదని ప్రముఖ పత్రికా సంపాదకులు సతీష్ చందర్ అన్నారు. బ్లూ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యాన గోరంట్లలోని డి స్క్వేర్ కన్వెన్షన్ హాల్లో శనివారం 'రాజ్యాంగమే ప్రతిపక్షమా? (జడ్జిమెంట్ 2024)' అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన తొలి సెషన్ 'లోక్ సభలో సంకీర్ణం రాజ్యాంగ విజయమేనా?', మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన రెండో సెషన్ 'తెలుగు రాష్ట్రాల ఫలితాలలో కుల సమీకరణాలు - కుటుంబ రాజకీయాలు' అంశాలపై సతీష్ చందర్ ప్రధాన వక్తగా ప్రసంగించారు. ప్రజలు స్పష్టమైన, తిరుగులేని, బ్రూట్ మెజారిటీలు ఇచ్చి ఆయా పార్టీల నేతలను చట్టసభలకు పంపితే వైరిపక్షాలను చంపేస్తున్నారని ఆయనన్నారు. ప్రతిపక్ష సభ్యులను చిన్నబుచ్చుతున్నారని, ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో




వారిని అడ్డంగా కొనేస్తున్నారనీ గుర్తుచేశారు. కేంద్రంలో, రాష్ట్రాల్లోనూ ఇదే తంతు సాగుతోందని చెప్పారు. సక్రమంగా పాలించమని ప్రజలు మెజారిటీ ఇస్తే రాజ్యాంగ సంస్థలను కీలుబొమ్మల్ని చేశారని, దర్యాప్తు సంస్థల్ని కుళ్ళబొడిచారని వివిధ సంఘటనల్ని ప్రస్తావించారు. న్యాయవ్యవస్థ వెన్నువిరిచారని, మీడియా సంస్థల నోళ్ళునొక్కారనీ చెప్పారు. శత్రుపక్ష నేతల్ని జైళ్ళలో వేశారని, అణగారిన వర్గాలను అధఃపాతాళానికి తొక్కేశారన్నారు. రైతులు తమ దీర్ఘకాల సమస్యలపై యేడాదికి మించి దేశ రాజధాని ఢిల్లీలో రోడ్లపై బైఠాయిస్తే వారిపై 'ఉగ్రవాద' ముద్ర వేశారన్నారు. ఆదివాసులు అడవి తమదేనని బహుళజాతి సంస్థల్ని అడ్డుకుంటే 'తీవ్రవాదులు'గా నిందలు మోపారన్నారు. విద్యార్థులు క్యాంపస్ దాటితే నిరుద్యోగ రాక్షసిని ఉసిగొల్పారని, పొరపాటున పోటీ పరీక్షకు వెళితే 'పేపర్ లీకు'లతో కుళ్ళబొడిచారని ఆయన ధ్వజమెత్తారు. పాలకులు తాము ఆడిందే ఆట, పాడిందే పాట అని భ్రమించారే కానీ, చరిత్ర నిద్రా సముద్రం నుంచి పెను తుపానుగా లేవగల అస్త్రం రాజ్యాంగం ప్రజల నిర్ణాయక శక్తిగా, సమయం వచ్చినపుడు శాసించే ఓటుహక్కుగా వుందనే విషయాన్ని మరిచారని ఆయన వ్యాఖ్యానించారు. "ఆపద వచ్చినపుడు ప్రయోగించడానికి అంబేడ్కర్ ఈ దేశం వోటరు చేతిలో రాజ్యాంగ ఆయుధం పెట్టారు. కార్పొరేట్ సంస్థలకు సంచులిచ్చి, పేదల ముఖాన పింఛను కొట్టిన నడమంత్రపు నియంతలపై వోటరు ఆ ఆయుధాన్నే ప్రయోగించాడు. అదే 2024 ఎన్నికల తీర్పు" అని సతీష్ చందర్ వివరించారు. ఈ సందర్భంగా దేవరకొండ లలితా వెంకటేశ్వర్లు సంకలనం చేసిన 'భారత రాజ్యాంగం' గ్రంథాన్ని పరిచయం చేశారు. ఈ సదస్సులో సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు, బ్లూ వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి మల్లికార్జునరావు, ప్రధాన సలహాదారు డాక్టర్ శివరామకృష్ణారావు, ప్రధాన సాంకేతిక, న్యాయ సలహాదారు బోడపాటి సుధీర్ కుమార్, పత్రికా-సాంస్కృతిక కార్యదర్శి సిహెచ్ రాజేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీ ఇక ఎన్టీఆర్ ఆరోగ్య సేవ

**పేరు మార్పును ప్రకటించిన ప్రభుత్వం**

**అమరావతి,జూలై13(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో ఆరోగ్యశ్రీ ట్రస్టుకు గతంలో ఉన్న 'నందమూరి తారక రామారావు వైద్య సేవ' పేరును ప్రభుత్వం పునరుద్ధరించింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఈ పేరును వైసీపీ అధికారంలోకి వచ్చాక 'డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ'గా మార్చింది. ఆరోగ్యశ్రీ అనునది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు చెందిన ఒక ప్రజారోగ్య కార్యక్రమం. ఈ పథకాన్ని 2007 ఏప్రిల్ 1 న రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పేరుతో అప్పటి ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. 2014లో ఈ పథకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ నందమూరి తారకరామారావు ఆరోగ్య సేవగా పేరు మార్చింది. ఈ ఆరోగ్యశ్రీ పథకం ప్రపంచంలోనే అత్యున్నత ఆరోగ్య బీమా పథంకంగా గుర్తింపు పొందింది. ఈ పథకం కింద అర్హులైన పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలందిస్తారు. వైద్య సేవలందించడంతో పాటు రవాణా, భోజన, వసతి సదుపాయాలను కల్పిస్తారు. ఈ పథకం ద్వారా 2014 సెప్టెంబరు నాటికి 26 లక్షల మంది పేద రోగులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశారు. అయితే.. ఈ పథకం కింద 1038 పైగా జబ్బులకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందించబడుతున్నాయి. ముఖ్యంగా ఈ పథకం ప్రజారోగ్యమే ప్రధాన ఉద్దేశంగా ఉచిత సేవలు అందిస్తూ ప్రజలు చెడు అలవాట్ల వైపు మరలకుండా చెడు అలవాట్ల ద్వారా కొనితెచ్చుకొనే కొన్ని రోగాలకు ఉచిత సేవలను అందిచండం జరుగుతుంది. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.2.5 లక్షల వరకు వర్తింప చేస్తున్నారు. ప్రభుత్వం దారిద్య్రరేఖకు దిగువన ఉన్న పేదవారికి ఆరోగ్యశ్రీ కార్డులను జారీ చేస్తుంది. ఈ కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీ పథకం కింద సేవలందిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో నమోదై ఉచిత వైద్య సేవలను పొందవచ్చు.



## శివసేన రెడ్డి ని సన్మానించిన శ్రీరంగాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజ్



**శ్రీరంగాపూర్/ వనపర్తి, జులై 13 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా ఎన్నికైన శివసేన రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన శ్రీరంగాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజ్ ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఎస్డీ వహీద్ సన్మానించడం జరిగింది.

## సెలవు రోజుల్లో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**కర్నూల్ నగరంలో తరగతులను బైకట్ చేసిన పీడీ ఎస్ యూ**

**కర్నూలు, జులై 13 (పీపుల్స్ మోటివేషన్):-**




అకాడమిక్ ప్రారంభంలోనే సెలవు రోజుల్లో తరగతులను నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పెట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్ డిమాండ్ చేశారు. కర్నూల్ నగరంలో రెండవ శనివారం రోజు తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు క్లాసులను బైకాట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రమణ కుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలు నడుపుతున్న, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అధిక ఫీజులలు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగల తొక్కుతూ ధనమే ధ్యేయంగా విద్యాసంస్థలు నిర్వహిస్తున్న విద్యాధికారులు ఏమాత్రం పట్టించుకోలేనటువంటి పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. సెలవు దినాల్లో క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులకు క్రీడలు, మానసిక వికాసం లేకుండా తరగతి గదిలో ఖైదీలగా బంధిస్తూ నిర్బంధ విద్యను అమలు చేస్తున్న ప్రవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు. జిల్లా విద్యాధికారులు ప్రొఫెసర్ నీరదారెడ్డి, చక్రపాణి రెడ్డి కమిషన్లు విద్యాసంస్థల్లో అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కావున సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు నరేంద్ర, రాజు, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డె ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**అమరావతి, జులై 13 (పీపుల్స్ మోటివేషన్):-**

శనివారం రోజు అఖిలభారత ఒడ్డె ఓబన్న సేవాసమితి రాష్ట్ర మరియు నంద్యాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం జాతీయ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపరిష్కారాల వేదిక కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలలో వడ్డే ఓబన్న గారి జయంతిని ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని కోరడమైనది. అదేవిధంగా బీసీ రికరేషన్లో ఇచ్చిన ఎస్టీ కొరకు అసెంబ్లీ లో తీర్మానం,వడ్డెరలకు క్వారీలలో రిజర్వేషన్,50 సంవత్సరాలకే వడ్డెరలకు పెన్షన్ ఏర్పాటు, స్వయం ఉపాధి రుణాలు మరియు పనిముట్లు జెసిబిలు బ్లాస్టింగ్ పరికరాలు క్రషింగ్ మిషన్లు సబ్సిడీలో అందించి వడ్డేర్లను ఆదుకోవాలని సి ఎం ని మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో %ాదీూాా% వ్యవస్థాపక అధ్యక్షులు వడ్డె బాలనరసింహుడు, నంద్యాల జిల్లా అధ్యక్షులు బివిఎన్ రాజు,ఉపాధ్యక్షులు సంపంగి శివకృష్ణ, కుంచెపు చిన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ మల్లికార్జున, ప్రచారకార్యదర్శి కేతన సురేష్ పాల్గొన్నారు.

## శాంతియుత నిరసనపై లాఠీఛార్జ్ తగదు

**- విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం చర్చలు జరపాలి**
**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు**

**సిద్దిపేట, జూలై13 (పీపుల్స్ మోటివేషన్):-**




డీఎస్సీ పరీక్ష నిర్వహిణకు మరికొంత సమయం ఇవ్వాలని కోరుతూ... ఉస్మానియా యూనివర్సిటీలో గత 11రోజుల నుండి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నా నిరుద్యోగులపై, డీ ఎస్సి అభ్యర్థుల పై రాష్ట్ర ప్రభుత్వం లాఠీ ఛార్జ్... ఆపై అరెస్ట్ చేయడం తగదు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, డీ ఎస్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. విద్యార్థులపై పోలీసులు లాఠీ ఛార్జ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని వెంటనే విద్యారంగ సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# కాంగ్రెస్ లోకి శేరిలింగంపల్లి బీఆరెస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

హైదరాబాద్, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-



శేరిలింగంపల్లి బీఆరెస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ లో చేరారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యేతో పాటు సీఎం సమక్షంలో పలువురు కార్పొరేటర్లు, అనుచరులు కాంగ్రెస్ లో చేరారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్,తదితరులు కాంగ్రెస్ లో చేరారు. అంతకుముందు ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పదేళ్ళు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పని చేసి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసాను. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో అభివృద్ధి అనేది సరిగ్గా జరగటం లేదు. నియోజకవర్గం అభివృద్ధి కొరకు కార్యకర్తలు, శ్రేయోభిలాషుల సూచనలతో పార్టీ మారుతున్నానని అన్నారు.

# ఆగస్టు నెలలో మూడు క్రెడాయ్ ప్రాపర్టీ షోలు

హైదరాబాద్, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-

ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మహానగరాల్లో హైదరాబాద్ నాలుగో స్థానంలో ఉందని... గత 3 దశాబ్దాలుగా భాగ్యనగరం వేగంగా విస్తరిస్తోందని క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా హైదరాబాద్ కు భౌగోళికంగా సానుకూలాంశాలున్నాయని రాజశేఖర్ రెడ్డి అన్నారు. నైట్ ఫ్రాంక్ ఇండియా, ప్రపంచ బ్యాంక్ గ్రూప్ డూయింగ్ బిజినెస్ రిపోర్ట్, గ్లోబల్ స్టార్టప్ ఎకోసిస్టమ్ రిపోర్టులన్నీ హైదరాబాద్ లో ఉన్న అవకాశాల గురించి వివరించాయని.. రాజశేఖర్ రెడ్డి వివరించారు. స్థిరాస్తి రంగానికి మరింత ఊపునిచ్చే విధంగా క్రెడాయ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో వచ్చే నెలలో మూడు ప్రాపర్టీ షోలు నిర్వహిస్తున్నామని రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంలోనూ హైదరాబాద్ తో పాటు చుట్టుపక్కల ఆస్తి రిజిస్ట్రేషన్లు 12.5శాతం పెరిగాయని క్రెడాయ్ ప్రతినిధులు తెలిపారు. స్థిరాస్తి రంగానికి ఊతం ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం సహకరిస్తోందని... దీనివల్ల గృహనిర్మాణాల సంఖ్య మరింత పెరుగుతుందని క్రెడాయ్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# విద్యాశాఖకు సరైన వ్యక్తి మంత్రిగా వచ్చాడని భావిస్తున్నాం!

**మా బిడ్డల భవిష్యత్తు కాపాడారంటూ తల్లిదండ్రుల భావోద్వేగం**

**మంత్రి లోకేష్ కు ఆనందభాష్పాలతో విద్యార్థుల కృతజ్ఞతలు**

అమరావతి, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-

జాతీయస్థాయి విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థులను మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో అభినందించారు. విద్యార్థినీ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పేరుపేరునా పలకరించి వారి మనోభావాలను తెలుసుకున్నారు. మీరుచేసిన సాయానికి జీవితంలో రుణం తీర్చుకోలేమంటూ విద్యార్థులు ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... మీకు అవకాశం వచ్చినపుడు మరో 10మందికి సాయం చేయాలని సూచించారు. ఎస్ఎంఎస్ ద్వారా లోకేష్ కు సమాచారం అందించిన పృథ్వీ సత్యదేవ్ తండ్రి జయరామ్ మాట్లాడుతూ... మంగళగిరిలో ప్రజాదర్బార్ జరుగుతుందని తెలుసుకుని మా సమస్య తెలియజేసేందుకు మీవద్దకు వద్దామని అనుకున్నా. విద్యార్థుల సమస్యపై లోకేష్ గారిని కలవాల్సిన పనిలేదు, ఎస్ఎంఎస్ చేస్తే చాలని స్నేహితులు చెప్పారు.మెసేజ్ చేసిన అర్థగంటలో స్పందన వచ్చింది, మా బిడ్డకు సీటు కేటాయింపుతో నోట మాటలు రాలేదు. మాకు వ్యవస్థపై నమ్మకం పెరిగింది. సరైన వ్యక్తి విద్యామంత్రిగా వచ్చాడని భావిస్తున్నామని భావోద్వేగానికి గురయ్యారు. తేజిత తల్లి మాట్లాడుతూ.... రిజల్ట్ తర్వాత చాలా డిస్ట్రబ్ అయ్యాం, మిమ్మల్ని కలిశాక మా బిడ్డ ముఖంలో ఆనందం చూశాం. మీకు రుణపడి ఉన్నాం, మీకు కృతజ్ఞతలు చెప్పడానికి మా వద్ద మాటలు లేవు. చిన్న విసుగుకూడా లేకుండా అధికారులు స్పందించారు. మేము ఈరోజు ఆనందంగా ఉన్నామంటే మీరు అందించిన సహకారం, కృషే కారణం. మీరు చేసిన సాయాన్ని జీవితంలో మర్చిపోలేం. వికలాంగ విద్యార్థుల పెన్షన్ ను తల్లిదండ్రులకు అందజేసేలా ఏర్పాట్లు చేయండి. సమస్య పరిష్కారంపై మాకు హైదరాబాద్ నుంచి కొంతమంది విద్యార్థులు కాల్ చేశారు. మేం గర్వంగా ఫీలయ్యామని అన్నారు. పుంగనూరుకు చెందిన విద్యార్థి రక్షిత్ తండ్రి మాట్లాడుతూ...మా జీవితంలో కొత్త వెలుగులు నింపారు ఆనందం వ్యక్తంచేశారు. నిష్మిత తండ్రి మాట్లాడుతూ... సీటు వచ్చేవరకు మీ సిబ్బంది నిరంతరం ఫాలో అప్ చేస్తూనే ఉన్నారు. మీరు చేసిన సాయాన్ని జీవితంలో మర్చిపోలేమన్నారు. మోక్షశ్రీ తండ్రి... మీ దయ వల్ల పోయిందనుకున్న ఎన్ఐటి సీటు రావడం మా అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. గోకుల్ సాయి తండ్రి రామకృష్ణ మాట్లాడుతూ మీరు చేసిన సాయం జీవితాంతం గుర్తుంచుకుంటామని అంటూ కన్నీళ్ల పర్యంతమయ్యారు. శివభరధ్వాజ్ నాయుడు తల్లి మాట్లాడుతూ... సీటు పోయిన రోజు మా బిడ్డ చాలా బాధపడ్డాడు. మా బిడ్డ భవిష్యత్తు కాపాడిన మీకు పాదాభివందనాలు అంటూ ఉద్వేగానికి గురయ్యారు. మహీధర్ రెడ్డి తండ్రి మాట్లాడుతూ... మా బిడ్డల భవిష్యత్తు కాపాడారు, వచ్చే ఏడాది ఇటువంటి సమస్య రాకుండా చూడండి. చాలామంది పిల్లలకు సదరం సర్టిఫికెట్లు కావాలంటే ఇబ్బందులు పడుతున్నారు, వెనువెంటనే సర్టిఫికెట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంత త్వరగా ప్రభుత్వం స్పందిస్తుందని ఊహించలేదు, ఆఘమేఘాలపై జిఓ తెచ్చి మా బిడ్డల భవిష్యత్తు కాపాడిన మీ సాయాన్ని జీవితంలో మర్చిపోలేమంటూ సంతోషం వ్యక్తంచేశారు.

# అనారోగ్యంతో మృతి చెందిన పోలీస్ జాగిలం ట్యాంగో

**పుష్పగుచ్ఛాలు వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-

రాజన్న సిరిసిల్ల జిల్లా హెడ్ క్వార్టర్ లో గత 8 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జర్మన్ షెఫర్డ్, సంతతికి చెందిన పోలీస్ జాగిలం ట్యాంగో అనారోగ్యంతో మరణించినది.జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ అధికారులు, పోలీస్ జాగిలం హ్యాండ్లర్ లక్ష్మణ్ తో కలసి ట్యాంగో పై పుష్పగుచ్ఛాలు వేసి ఘనంగా నివాళులర్పించి ట్యాంగో సేవలు మరువలేనివని సంతాపాన్ని వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ..ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ట్యాంగో గత 8 సంవత్సరాల నుండి జిల్లాలో 15 హత్య కేసులలో,84 దొంగతనాలలో మొత్తంగా 99 కేసులలో నిందుతులను , గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించి విధులు నిర్వహించదని కొనియాడారు. 2017 సంవత్సరంలో ట్యాంగో తన హ్యాండ్లర్ లక్ష్మణ్ తో పాటుగా ఎనిమిది నెలల పాటు మొయినాబాద్ నందు బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించగా జిల్లాలో 8 సంవత్సరాలుగా సేవలందించిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్, రాజా హ్యాండ్లర్ లక్ష్మణ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# పార్వతీపురం- రాయగడ రాష్ట్రీయ రహదారి భారీగా ట్రాఫిక్ జామ్

పార్వతీపురం, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-

కొమరాడ మండల కేంద్రం వద్ద గుంతలో రెండు లారీలో దిగ్గబడిపోయాయి.దాంతో పార్వతీపురం- రాయగడ రాష్ట్రీయ రహదారి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాత్రి నుంచి తెల్లవారుజామువరకు ట్రాఫిక్ ఆగిపోయి వాహనదారులు నానా ఇబ్బందులు ఎదుర్కున్నారు.

# పాలమూరులో కారు ఖాళీ

మహబూబ్ నగర్, జూలై 13 పీపుల్స్ మోటివేషన్



ఉమ్మడి పాలమూరు జిల్లాలో గులాబీ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాభవం మూటగట్టుకున్న బీఆర్ఎస్.. అనంతర పరిణామాలతో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఉమ్మడి జిల్లాలో గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేల్లో ఒకరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, మిగిలిన ఒక్కరు కూడా త్వరలోనే పార్టీని వీడతారని జోరుగా ప్రచారం జరుగుతోంది. అదే నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీతో కలిసి అధికార పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారట..! ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ గెలిచిందే ఇద్దరు ఎమ్మెల్యేలు. వారిలో ఇప్పటికే ఒకరు కాంగ్రెస్ లో చేరారు. మరో ఎమ్మెల్యేతో పాటు, ఎమ్మెల్సీ సైతం అదేబాటలో ప్రయాణానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీంతో పూర్వపు మహబూబ్ నగర్ జిల్లాలో బీఆర్ఎస్ కు కోలుకోలేని షాక్ తగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. అసలే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో దారుణ ఓటమితో కుంగిపోయిన బీఆర్ఎస్ శ్రేణులకు వేగంగా మారుతున్న ఈ రాజకీయ పరిణామాలు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 14స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచింది కేవలం రెండే స్థానాలు అవి కూడా నడిగడ్డలోని అలంపూర్, గద్వాల్. ఇటీవలే రాష్ట్రంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలతో గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కారు దిగి హస్తం పార్టీలో చేరిపోయారు. ఇక అదే బాటలో గద్వాల్ కు అనుకోని ఉన్న అలంపూర్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే విజేయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి సైతం కాంగ్రెస్ లో చేరతారని జోరుగా ప్రచారం సాగుతోంది. ఇటివల సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి భేటీ అవ్వడం ఈ ప్రచారానికి బలమైన ఆధారాలు లభించినట్లు అయ్యింది. అలంపూర్ నియోజకవర్గానికి చెందిన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ చల్లా సీఎం ను కలిశారని చెబుతున్నప్పటికీ, అసలు కారణం పార్టీలో చేరికపై ఇరువురు చర్చించారని టాక్ నడుస్తోంది. ఇక త్వరలోనే ముహూర్తం చూసుకొని కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని నియోజకవర్గంలో చర్చల మీద చర్చలు నడుస్తున్నాయి. ఎమ్మెల్సీ చల్లా తోపాటు ఆయన అనుచరుడు అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారని జోరుగా ప్రచారం నడుస్తోంది.బీఆర్ఎస్ పార్టీకి ప్రస్తుతం ఉన్న ఏకైక ఎమ్మెల్యే విజేయుడు సైతం పార్టీ మారితే త్వరలోనే పాలమూరు జిల్లా నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున శాసనసభకు ప్రాతినిధ్యం ఉండకపోవచ్చు. అదే జరిగితే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని షాక్ తగిలినట్టేనని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి. ఇప్పటికే వరుస ఎన్నికల్లో ఓటమితో కుంగిపోతున్న బీఆర్ఎస్ శ్రేణులకు ఈ పరిణామాలు మూలిగే నక్కపై మూడో తాటిపండు పడ్డట్టు ఉంటుదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతమెంతో ఘనం వర్తమానం మాత్రం శూన్యం అన్నట్లు ఉంది ప్రస్తుతం ఉమ్మడి పాలమూరు జిల్లాలో గులాబీ పార్టీ పరిస్థితి. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు జిల్లాలో బీఆర్ఎస్ ను ఖాళీ చేసేలా కనిపిస్తున్నాయి..!

# ఫ్యాన్సీ షాపులో అగ్ని ప్రమాదం

గూడూరు, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు పట్టణం కుమ్మర వీధిలో ఉన్న సూర్య ఫ్యాన్సీ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అగ్ని ప్రమాదం కారణంగా పట్టణంలోని చుట్టుపక్కల ప్రాంతాలకు దట్టమైన పొగ వ్యాపించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు చేపట్టారు. ఫ్యాన్సీలో ఎక్కువ భాగం ప్లాస్టిక్ కు సంబంధించిన వస్తువులు ఉండటంతో మంటలు అదుపులోకి రావడం కష్టంగా మారింది. ప్రమాదం దాటికి ఫ్యాన్సీలోని విలువైన వస్తువులు కాలి బూడిదయ్యాయి. మంటలు మొదటి అంతస్తులు మొదలై మూడో అంతస్తు వరకు వ్యాపించాయి. అగ్ని ప్రమాదం కారణంగా సుమారు లక్షల్లో నష్టం వాటిల్లి ఉంటుందని దుకాణ యజమానులు వాపోతున్నారు. అగ్నిప్రమాదం తో గతమైన పొగ వ్యాపించడంతో ఫ్యాన్సీ కు చుట్టుపక్కల ఉన్న నివాస గృహాలు ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయ్యారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన మంత్రి నిమ్మల

పాలకొల్లు, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. రామానాయుడు మాట్లాడుతూ ప్రస్తుత ఆసుపత్రిలో వర్షాలకు పెచ్చులు ఊడి పడుతు ప్రమాద పరిస్థితిలో ఉంది. నూతనంగా నిర్మించిన భవనంలో పూర్తిస్థాయి పనులు అవ్వకపోవడం వల్ల ఆసుపత్రిని మార్చేందుకు కొంత సమయం పడుతుంది. ఎమర్జెన్సీ కేసులు మినహా ప్రస్తుతానికి నరసాపురం తణుకు ఏరియా ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. నూతన భవనంలో పనులను త్వరితగలిగిన పూర్తి చేయాలంటూ అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు.

# వైసిపి నేతల వ్యాఖ్యలపై టిడిపి నేత బుద్దా వెంకన్న ఫైర్

విజయవాడ, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

మాజీ మంత్రులు పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్ లు మతి భ్రమించి మాట్లాడుతున్నారని టీడీపీ నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు. ఒకరు కోడి గుడ్ల మీద ఈకలు పీకుతాడు. మచిలీపట్నం లో అత్యధిక మెజారిటీ తో నిన్ను, నీ కుమారుడిని ఓడించారు. ప్రజలు ఛీ కొట్టిన వీళ్లు చంద్రబాబు పై విమర్శలు చేస్తున్నారు. అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ గా చంద్రబాబు మారిస్తే... జగన్ అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారు. ఆరు అడుగుల నిజాయితీ కి నిదర్శనం చంద్రబాబని అన్నారు. ఐదు అడుగుల తాచుపాము జగన్. ఈ తాచుపాముకు తన మన బేధంలేదు.. ఎవరినైనా కాటేస్తాడు. వైయస్, జగన్ లు ఎన్ని విచారణ లు చేసినా చంద్రబాబు తప్పు చూపలేకపోయారు. చివరకి తప్పు కేసులతో చంద్రబాబు ను జైలుకు పంపారు. దేశం మొత్తం, ఇతర దేశాల్లో స్థిరపడిన వారంతా చంద్రబాబు కు మద్దతు గా నిలిచారు. మీరు చేసిన పిచ్చి పనులకు ప్రజలు మిమ్మలను తరిమి కొట్టారు. ఇంకా అబద్దాలు తోప్రజలను మాయ చేయాలని చూస్తున్నారని అన్నారు. పేర్ని నాని నీ కపట మాటలు మానుకుని బుద్ధి తెచ్చుకో.గుడివాడ అమర్నాథ్ సాక్షి పత్రిక లో వచ్చినవే చెబుతాడు. నెల రోజుల్లో నే రాష్ట్రం లోమార్పు తెచ్చిన మనిషి చంద్రబాబు. అధికారులతో సమీక్ష చేసి, శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నారు. జగన్ ఐదేళ్లల్లో ఎప్పుడు అయినా అధికారులతో ఇలా మాట్లాడారా అని ప్రశ్నించారు. కమీషన్ లు, కాంట్రాక్టులలో మామూళ్ల కోసం జగన్ మీటింగ్ లు పెట్టాడు. వైసిపి నాయకులా సిగ్గు తెచ్చుకోండి... లేదంటే జనం తమిమి కొడతారు. వైసిపి లో జగన్ నుంచి కిందిస్తాయి వరకు అందరకీ పదవీ కాంక్షతో బతుకుతున్నారు. బీపీసీఎల్ నేడు చంద్రబాబు పై నమ్మకం తో ముందుకు వచ్చింది. మీ జగన్ ను చూసి పారిశ్రామిక వేత్త లు భయంలొ వెళ్లిపోయారు. కియా, అమర్ రాజా కంపెనీ విషయంలో వాటాలు అడగలేదా. మీవేధింపుల వల్లే గా వాల్లు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయింది. అత్యధిక మెజారిటీ తో ఓడిపోయిన మీరు ఇప్పుడు సిగ్గు, శరం లేకుండా వాగుతున్నారు. భోగాపురం పనుల్లో పర్సంటేజీలు అడగలేదా మీరు. గుడివాడ అమర్నాథ్, పేర్ని నానిలుకు మైండ్ పోయింది. పవన్ కళ్యాణ్ పై నోరు పారేసుకుని మీ కులం వాళ్లతో ఛీ కొట్టించుకున్నారు. మా సిఎం సంయమనం పాటించాలని మమ్మలను ఆపారు. మీరు ఇంకోసారి అబద్దాలు ప్రచారం చేస్తే తగిన బుద్ధి చెబితాం. చంద్రబాబు హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ అమలు చేస్తారు. నెల రోజుల్లో అన్నీ అయిపోవడం సాధ్యమా. మీ జగన్ ఇదే నెల రోజుల్లో పదవులు పంచుకునే పనిలో ఉన్నాడు. చంద్రబాబు ఢిల్లీవెళ్లి నిధుల కోసం కృషి చేస్తున్నారు. మీరు చేసిన అప్పులు, తప్పులు సరి చేయడానికి చంద్రబాబు కష్ట పడుతున్నారు. చంద్రబాబు సంపద సృష్టిస్తారు.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారు. 74 యేళ్ల వయసులో 24 య్ల కుర్రాడిలా చంద్రబాబు పరుగులు పెడుతున్నారు. ముసలి వాడు అంటున్న మీరు ముందు మీ జగన్ ఎప్పుడు బయటకి వచ్చాడో చెప్పండి. నిజమైన ముసలి వాడు, చేవ, సత్తువ లేని వ్యక్తి జగన్. మీ పార్టీ లో నాయకులు మైండ్ పోయి నోటికొచ్చిన విధంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా అడ్డం పెట్టుకుని వాగితే ... రోడ్ల మీద తిరగలేరు. మీ రాక్షస పాలన తట్టుకోలేకే మళ్లీ చంద్రబాబు కావాలని ప్రజలు గెలిపించారు. నెల రోజులకే గుండెలు బాదుకుంటే ఎలా... త్వరలోనే సుపారిపాలన ఎలా ఉంటుందో చంద్రబాబు చేతల్లో చూపిస్తారని అన్నారు.

# కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలి : చంద్రబాబు

అమరావతి, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

కాళ్లకు దండం పెట్టె సంస్కృతి వీడాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.శనివారం నాడు టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో అయన మాట్లాడుతూ ఎవరైనా నా కాళ్లకు దండం పెడితే, వారి కాళ్లకు నేను దండం పెడుతా. ఇవాళ్టి నుంచి నా కాళ్లకు దండం పెట్టే విధానానికి ఫుల్స్టాప్ పెడుతున్నానని అన్నారు. తల్లిదండ్రులు, భగవంతుడు కాళ్లకు దండం పెట్టాలి తప్ప నాయకులకు కాదని అయన అన్నారు. నాయకుల కాళ్లకు దండం పెట్టి ఎవరూ తమ గౌరవాన్ని తగ్గించుకోవద్దు. నాయకుల కాళ్లకు ప్రజలు, పార్టీ శ్రేణులు దండం పెట్టొద్దనే సంస్కృతి నా నుంచే ప్రారంభిస్తున్నానని అన్నారు.

# డ్యాన్స్ చేస్తూ కోడి తల కొరికేసిన డ్యాన్సర్..

**అనకాపల్లిలో కేసు నమోదు**

**పెటా ఇండియా ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు**

**ప్రేక్షకుల్లో పిల్లలు కూడా ఉన్నారంటూ ఫిర్యాదు**

**డ్యాన్సర్‌తో పాటు నిర్వాహకులపైనా కేసు**

ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లిలో ఆసక్తికరమైన ఘటన వెలుగుచూసింది. ఓ డ్యాన్సర్ నృత్య ప్రదర్శన చేస్తూ కోడిపెట్ట తలను కొరికివేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారడంతో పెటా (పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్) ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు.నృత్య ప్రదర్శనలో జనసందోహం ముందు ఒక వ్యక్తి ఉద్దేశపూర్వకంగా కోడి తలను తన పళ్లతో కొరికి చంపాడని, ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ పోలీసు అధికారులను పెటా ఇండియా సంప్రదించింది. ప్రేక్షకుల్లో పిల్లలు కూడా ఉన్నారని, వినోదం పేరిట ఈ వీడియోను సోషల్ మీడియాలో కూడా షేర్ చేశారని పేర్కొంది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ, జంతువుల పట్ల క్రూరత్వం నిరోధక చట్టం-1960లోని సంబంధిత సెక్షన్ కింద డ్యాన్సర్‌తో పాటు నిర్వాహకులపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# ముంపునకు గురవుతున్న మరిడి మహాలక్ష్మి దేవాలయం

అవనిగడ్డ, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

జాతీయ రహదారి టోల్ గేట్ నిర్మాణ సమయంలో యాజమాన్యం ఇచ్చిన హామీ అమలు చేయకపోవటంతో అవనిగడ్డ మండలం పులిగడ్డలోని మరిడి మహాలక్ష్మి దేవాలయం తరచూ ముంపునకు గురవుతోంది. ఎనభై ఆరేళ్ల క్రితం నిర్మించిన ఈ దేవాలయం ఇటీవల నిర్మించిన హైవే టోల్ గేట్ కారణంగా ఆలయానికి ఈ ముంపు సమస్య ఏర్పడింది. నూతన ఆలయం నిర్మిస్తామని, స్థలం కేటాయిస్తామని హైవే టోల్ గేట్ నిర్వాహకులు మాట ఇచ్చినా ఇప్పటివరకు ఆచరణలోకి రాలేదు. కొద్దిపాటి వర్షాలకే ఆలయంలో నీరు చేరుతోంది. ముంపు వచ్చినపుడు అమ్మవారికి కనీసం దీపారాధన కూడా చేయలేని పరిస్థితి వస్తోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా హామీ నిలబెట్టుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# సీపీ గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ బాబు

విజయవాడ, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

విజయవాడ పోలీస్ కమిషనర్ గా రాజశేఖర్ బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు.తరువాత సీపీ మాట్లాడుతూ విజయవాడ కమిషనర్ బాధ్యతలు స్వీకరించటం పూర్వజన్మ సుకృతం. కమిషనర్ గా నా బాధ్యత సక్రమంగా నెరవేరుస్తా. ప్రజల్లో నమ్మకాన్ని భరోసా కల్పించాల్సిన బాధ్యత తనపై ఉంది. వినూత్న రీతిలో పోలిసింగ్ నిర్వహిస్తాం. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం పై దృష్టి పెడతాం. ఫిర్యాది దారుల్లో నమ్మకం కల్గించేలా చర్యలు చేపడతాం. సిటిజన్ పోర్టల్ ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులు తెలియజేయవచ్చు. గ్రీవెన్స్ సెల్ ను మరింత పటిష్టం చేస్తాం. మహిళల భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి పెడతాం. సీసీ కెమెరాలు పని తీరు ను మెరుగు పరుస్తాం. డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టేందుకు అందరూ సహకరించాలి. ఉమెన్ మిస్సింగ్ కేసులను సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చేస్తాం. గంజాయి,డ్రగ్స్ నివారణకు చర్యలు తీసుకుంటాము. డే, నైట్ బీట్స్ మరింత గా పెంచుతాం. సైబర్ క్రైమ్స్ విషయంలో వినూత్న రీతిలో ముందుకు వెళ్తాం. 200 మంది సిబ్బందిని సైబర్ కమాండర్స్ గా నియమిస్తాం. రోడ్ సేఫ్టీ పై దృష్టి పెడతాం. కమ్యూనిటీ పోలిసింగ్ అమలు చేస్తామని అన్నారు.

# మాజీ మంత్రి నల్లారి అమరనాథరెడ్డి సేవలు ఆదర్శనీయం.!

పిలేరు, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం: కలికిరి, వాయల్పాడు నియోజక వర్గానికి స్వర్గీయ మాజీ మంత్రి నల్లారి అమరనాథరెడ్డి సేవలు ఆదర్శనీయమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కొనియాడారు.తన తండ్రి అమరనాథ్ రెడ్డి 37వ వర్ధంతి సందర్భంగా కలికిరి పట్టణంలో రైతు మార్కెట్ యార్డ్ దగ్గర కిషోర్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వాయల్పాడు నియోజకవర్గం నుండి 1962 తొలిసారిగా ఇండిపెండెంట్ ఎమ్మెల్లేగా పోటీ చేసి విజయం సాధించారని అన్నారు. ఆ క్రమంలోనే 1972,1978, 1985లలో కూడా అదే నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొంది మొత్తం నాలుగు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు మర్రిచెన్నారెడ్డి, అంజయ్య, భవనం వెంకట్రామిరెడ్డి హయాంలో మంత్రిగా, ఎమ్మెల్లేగా తన రాజకీయ ప్రయాణం కోన సాగించారని అన్నారు. పీలేరు నియోజకవర్గ స్థాయిలో టీడీపీ బిజెపి, జనసేన శ్రేణుల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. అనంతరం కలికిరి రైతు మార్కెట్ యార్డ్ లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బిజెపి,జనసేన,కార్యకర్తలు, నల్లారి అభిమానులు

# భవంతిపైదూకి యువతి ఆత్మహత్య

రంగారెడ్డి, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. మియాపూర్ జనప్రియ అపార్ట్మెంట్స్ పై నుండి దూకి యువతి శృతి(35)ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు గమనించి హుటాహుటిన చికిత్స నిమిత్తం యువతిని మియాపూర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. తీవ్ర రక్త స్రవంతో ఉన్న యువతి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు హాస్పిటల్ కి చేరుకున్నారు. యువతి డిప్రెషన్ కారణంగా ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని చెబుతున్న పోలీసులు, కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం | జులై | 14 | 2024



# రెండు జాతీయ పార్టీల మధ్య నలిగిపోతున్న కేసీఆర్

హైదరాబాద్, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-



బీఆర్ఎస్.. ప్రస్తుతం తెలంగాణలో కనుమరుగవుతున్న పార్టీ. కాంగ్రెస్, బీజేపీ నేతలను ఈ అంశంపై పలకరిస్తే, కనుమరుగైపోయిన పార్టీ అని అంటారు. వాళ్ల మాటలు ఎలా ఉన్నా, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన సీట్లు, సాధించిన ఓట్లను బట్టి బీఆర్ఎస్ ప్రాభవం క్రమక్రమంగా తగ్గిపోతోంది. ప్రచార సమయంలో బీజేపీ, కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలుపుతానన్నారు కేసీఆర్. కానీ, ఇప్పుడు ఆ రెండు పార్టీల మధ్యే ఆయన నలిగిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది.వరుస ఓటముల తర్వాత కేసీఆర్ పెద్దగా బయట కనిపించడం లేదు. ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. అటు చూస్తే కుమార్తె కవిత జైలులో ఊచలు లెక్కబెడుతున్నారు. కేటీఆర్ మాట వినే నేతలు తక్కువే. ఇదే అదునుగా పార్టీ నుంచి వలసలు జోరందుకున్నాయి. పోతే పోండి అన్న ధోరణిలో కేసీఆర్ ఈమధ్యే సమావేశాలు నిర్వహించి ఉన్న లీడర్లకు క్లాసులు తీసుకున్నారు. దొరికిందే ఛాన్స్ అని వరుసబెట్టి నాయకులు జంప్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ తిరిగి పుంజుకోవడం అంత ఈజీ కాదనే వాదన జరుగుతోంది. ఇదే సమయంలో ఫాంహౌస్‌లో కేసీఆర్ కీలక సమావేశాన్ని నిర్వహించారు. కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీ టూర్ ముగించుకుని వచ్చిన వెంటనే కేసీఆర్ సడెన్ మీటింగ్ పెట్టడం అనేక అనుమానాలకు తావిస్తోంది.ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కే బెయిల్ రావడం కష్టమైపోయింది. అలాంటిది, కీలక సూత్రధారిగా పేర్కొన్న కవితకు బెయిల్ రావడం అంత ఈజీ పని కాదు. కానీ, కేటీఆర్ మాత్రం కవితను బయటకు తీసుకొస్తామని శపథం చేశారు. కొద్ది రోజుల క్రితం పార్టీ నేతలకు ఇదే చెప్పారు. ఈ క్రమంలోనే ఢిల్లీ ఫ్లైట్ ఎక్కిన ఆయన, హరీష్‌తో కలిసి వారం రోజులు అక్కడే ఉన్నారు. లాయర్లతో అనేక చర్చలు జరిపారు. కవితనూ కలిసి ఓదార్చారు. ఈ టూర్ నేపథ్యంలో రకరకాల ప్రచారాలు జరిగాయి. బీజేపీతో కేటీఆర్, హరీష్ సంప్రదింపులు జరిపినట్టు వార్తలు వచ్చాయి. అయితే, ఈ ప్రపోజల్‌కు కమలనాథులు సరే అన్నారని, కాకపోతే కవితను అప్రూవర్‌గా మారమని కండిషన్ పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే విషయాన్ని నగరానికి వచ్చీ రాగానే కేసీఆర్‌కు కేటీఆర్, హరీష్ వివరించినట్టు మాట్లాడుకుంటున్నారు.ఓవైపు బీఆర్ఎస్ లీడర్లను కాంగ్రెస్ లాగేసుకుంటోంది. ఇంకోవైపు పలు కేసులు వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ మద్దతు ఉంటేనే మనుగడ సాధ్యమనే భావనలోకి కేసీఆర్ వచ్చినట్టుగా రాజకీయ వర్గాల్లో చర్చించుకుంటున్నారు. అందుకే, పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం నిర్వహించి వారిని ట్యూన్ చేస్తున్నారని అంటున్నారు. మొత్తంగా కేటీఆర్, హరీష్ ఢిల్లీ టూర్ నేపథ్యంలో కేసీఆర్ తీసుకోబోతున్న నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**బీజేపీలోకి హరీశ్ రావు..**

తెలంగాణలో నేతలు పార్టీల మార్పులకు సంబంధించి చర్చలు జోరుగా వినిపిస్తున్న విషయం తెలిసిందే. తాజా రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే ఊహించని నేతలు సైతం ఇతర పార్టీలోకి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఇటీవలే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కారణాలు ఏవైనా కూడా పార్టీని వీడటంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతున్నది.గతంలో కాంగ్రెస్ ను ఖాళీ చేసేందుకు ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు ఖాళీ అవుతుందా..? ఏందీ అని అనుకుంటున్నారు జనాలు. ఇంకొందరు నేతలేమో బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమంటున్నారు. ఇటీవలే జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలో కూడా బీఆర్ఎస్ నేతలు.. అది కూడా పేరు మోసిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్, బీజేపీ పార్టీలోకి వెళ్లారు. అప్పుడు కూడా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చర్చే జరిగింది.ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఇప్పటికీ పలువురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. తాజాగా ప్రకాశ్ గౌడ్ కూడా జాయిన్ అవుతనంటూ ప్రకటించారు. ఈ నేపథ్యంలో మరో అంశం తెరమీదకు వస్తోంది. సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారంటూ పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతుంది.ఈ అంశంపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ కాబోతుందని చెప్పారు. హరీశ్ రావు కూడా పార్టీని వీడబోతున్నారని, బీజేపీలోకి వెళ్లబోతున్నారంటూ ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమంటూ ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. అందువల్ల కేసీఆర్ రాజకీయాలను వదిలేసి ఇంట్లోనే ఉంటే బెటర్ అని ఆయన సలహా ఇచ్చారు.కాగా, చాలా సందర్భాల్లో హరీశ్ రావు పార్టీ మారబోతున్నారంటూ పలువురు నేతలు పేర్కొన్న సందర్భంలో ఆయన స్పందించారు. ఆ నేతల వ్యాఖ్యలను ఖండించారు. తాను బ్రతికున్నన్ని రోజులు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని తేల్చిచెప్పారు. పార్టీని విడాల్సి వస్తే తాను రాజకీయాల నుంతి శాశ్వతంగా తప్పుకుంటానంటూ చెప్పుకొచ్చారు. అయితే, రాజగోపాల్ రెడ్డి ఈ విధంగా వ్యాఖ్యలు చేయడంతో భారీగా చర్చ కొనసాగుతుంది. హరీశ్ రావు నిజంగానే పార్టీ మారుతున్నారా..? అంటూ జనాలు చెవులు కొరుక్కుంటున్నారు.చూడాలి మరి రాజగోపాల్ రెడ్డి చెప్పినట్టు హరీశ్ రావు పార్టీ మారబోతున్నారా లేదా అనేది. ఎందుకంటే.. పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఇదే మాదిరిగా పార్టీని మారబోం.. రాజకీయాల్లో ఉన్నన్ని రోజులు బీఆర్ఎస్ లోనే ఉంటామని ఇవాళ చెప్పి.. రేపు మరో పార్టీలో చేరిపోయారు. ఈ పరిస్థితులను పరిశీలించిన ప్రజలు.. హరీశ్ రావు కూడా పార్టీ మారినా ఆశ్చర్యపోనక్కర్లేదు అంటున్నారు.

## సూసైడ్ అటెంప్ట్‌లో లావణ్య

హైదరాబాద్, జూలై 13 పీపుల్స్ మోటివేషన్



టుడు రాజ్‌తరుణ్ ప్రేమ కేసులో లావణ్య పెట్టిన మెసేజ్ సంచలనంగా మారుతోంది. చచ్చిపోతున్నానంటూ ఓవైపు లాయర్‌కు మెసేజ్ చేసిన ఆమె... డయల్ 100కు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పారు. తన చావుకు రాజ్‌తరుణ్, మాల్వీ ఫ్యామిలీయే కారణమని చెప్పారు. నటుడు రాజ్‌తరుణ్ లావణ్య కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఇప్పుడు లావణ్య పెట్టిన మెసేజ్ అందర్నీ షాక్‌కి గురి చేస్తోంది. తాను చచ్చిపోతున్నానంటూ లాయర్, పోలీసులకు ఒకేసారి సమాచారం ఇచ్చిన లావణ్య టెన్షన్ పెట్టారు. ముందు లాయర్‌తో కేసు విషయంలో చాటింగ్ చేస్తూ తాను వెళ్లిపోతున్నానంటూ మెసేజ్ చేశారు.రాజ్‌తరుణ్ లేకుండా తాను జీవించలేనని మెసేజ్ చేసిన లావణ్య ఈ లోకం నుంచి వెళ్లిపోతున్నానంటూ చెప్పుకొచ్చారు. ఆ మెసేజ్ చూసిన లాయర్ షాక్ అయి వెంటనేపోలీసులు సమాచారం ఇచ్చారు. ఇంతలో డయల్ 112 నుంచి కూడా నార్సింగ్ పోలీసులకు మరో సమాచారం వచ్చింది.తన మెసేజ్‌లో లావణ్య ఏం చెప్పారంటే..."నేను రాజ్ తరుణ్ భార్య లావణ్యని. నన్ను క్షమించండి. నా కోసం ఉన్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. నేనూ ఏంటో తెలిసిన జనం నన్ను తప్పు అన్నారు. తెలియని మనుషులు నాకోసం సహాయం చేశారు. రాజ్ లేని జీవితం నేను ఉండలేను. బ్రతకలేను. ఈ ప్రపపంచంలో నేను ఉండలేను. నేను అన్నీ కోల్పోయాను. నేను వ్యవస్థను నమ్మాను కానీ నేను విఫలమయ్యాను. నేను మోసపోయాను. మైండ్ గేమ్‌లు, గాసిప్స్‌తో విసిగిపోయారు. నేను ఇందులో గెలవకపోవచ్చు కానీ నేను ఇప్పటికీ దేవుణ్ణి నమ్ముతాను నాకు ఇలా చేసిన వ్యక్తులను కచ్చితంగా దేవుడు చూస్తాడు. మస్తాన్ కేసు తర్వాత ప్రతిదీ ప్లాన్ ప్రకారంతో నాతో ఆడారు. నేను మాల్వీ మల్హోత్రాని అభ్యర్థించి, వేడుకున్న పట్టించుకోలేదు. మాకూ తిన్నడానికీ తిండి లేదూ అని అడుక్కుంది అంటూ ఎంజాయ్ చేస్తున్నారు. రాజ్ పేరెంట్స్ కూడా ఒక ముఖ్య కారణం. రాజ్ మారిపోయాడు. అతను నా చావు కోరుకున్నాడు. నా చావుకు మాల్వీ మల్హోత్రా ప్రధాన కారణం. నా కుటుంబ సభ్యులకు, దిలీప్ కల్యాణ్‌కి మీడియాకు నా హృదయపూర్వక క్షమాపణలు. నన్ను క్షమించండి. అంటూ లావణ్య మెసేజ్ చేశారు. డయల్ 112కు ఫోన్ చేసిన లావణ్య... తాను చనిపోతున్నట్టు చెప్పారు. రాజ్‌తరుణ్ లేని జీవితాన్ని ఊహించుకోలేనని అన్నారు. తన చావుకు రాజ్‌తరుణ్ ఫ్యామిలీతోపాటు హిరోయిన్ మాల్వీ మల్హోత్రా ఫ్యామిలీ కారణమని పోలీసులకు చెప్పారు. ఈ సమాచారంతో పోలీసులు పరుగులు పెట్టారు.

## అనంత్ పెళ్లి ఖర్చు 5 వేల కోట్లు



ముంబై, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ వివాహ వేడుకకు సెలెబ్రిటీలంతా తరలివస్తున్నారు. ఇండియాలో ఎవ్వరూ చూడని స్థాయిలో చాలా గ్రాండ్‌గా ఈ వెడ్డింగ్ జరుగుతోంది. ఈ పెళ్లి గురించి భారత్‌లోనే కాదు. ప్రపంచ దేశాల్లోనూ మాట్లాడుకుంటున్నారు. హాలీవుడ్ సెలెబ్రిటీలతో పాటు పలు దేశాల రాజకీయ నేతలకి, అంతర్జాతీయంగా ఉన్న బడా వ్యాపారులకు ఇన్విటేషన్ పంపింది అంబానీ ఫ్యామిలీ. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు ప్రధాని నరేంద్ర మోదీనీ ఆహ్వానించింది. ఈ గెస్ట్ లిస్ట్‌లో బాలీవుడ్ ప్రముఖులతో పాటు క్రీడా రంగానికి చెందిన వాళ్లూ ఉన్నారు.ఇదంతా పక్కన పెడితే అసలు అంబానీ ఈ పెళ్లి కోసం చేస్తున్న ఖర్చు గురించే అంతా మాట్లాడుకుంటున్నారు. ఇక్కడే కాదు. అంతర్జాతీయంగా కూడా ఇదే హాట్ టాపిక్ అయింది. ప్రీవెడ్డింగ్ వేడుకల్నీ రెండు సార్లు చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసింది. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అయితే పెళ్లికి ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానిపై ఎవరి అంచనాలు వాళ్లకున్నాయి. ఇప్పుడున్న సమాచారం ప్రకారమైతే కనీసం రూ.4-5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలుస్తోంది. "వామ్మో ఇంతా" అని మనకి అనిపిస్తుంది కానీ..అంబానీకి ఉన్న ఆస్తిలో ఇది అణువంతే. ముకేశ్ అంబానీకి ఉన్న మొత్తం ఆస్తి విలువలో ఇది 0.5% మాత్రమే. ఓ సాధారణ కుటుంబానికి చెందిన తండ్రి తన కొడుకు పెళ్లి కోసం చేసే ఖర్చుతో పోల్చుకుంటే ఇది చాలా తక్కువే అన్నమాట. ఎవరి ఆస్తిని బట్టి వాళ్ల ఖర్చుని లెక్కిస్తే ఇది తక్కువగానే కనిపిస్తుంది. అయితే...కొంత మంది ఈ ఖర్చు గురించి అనాలసిస్ కూడా చేస్తున్నారు. ముకేశ్ అంబానీ ఆస్తుల విలువ 123.2 బిలియన్ డాలర్లు. అందులో అనంత్ అంబానీ పెళ్లి కోసం చేస్తున్న ఖర్చు రూ.4-5 వేలు కోట్లు. ఇండియాలో సాధారణ ప్రజలు తమ పిల్లల పెళ్లి కోసం ఆస్తిలో 5-15% మేర ఖర్చు చేస్తారని అంచనా.రూ.50-కోటి వరకూ ఆస్తి ఉంటే పెళ్లి కోసం రూ.10-15 లక్షల ఖర్చు చేస్తారు. అదే రూ.10 కోట్ల కంటే ఎక్కువ ఆస్తి ఉంటే రూ.కోటిన్నర వరకూ పెళ్లి కోసం ఖర్చు పెట్టే అవకాశముంటుంది. ఇలా పోల్చుకుని చూస్తే ముకేశ్ అంబానీ తన కొడుకు పెళ్లి కోసం చాలా తక్కువగా ఖర్చు చేస్తున్నట్టే లెక్క. తన ఆస్తి మొత్తంలో కనీసం 1% కూడా పెట్టడం లేదన్నమాట. ఇంత తక్కువ ఖర్చు చేస్తేనే సెలబ్రేషన్స్ ఈ రేంజ్‌లో ఉంటే ఇంకాస్త ఎక్కువ బడ్జెట్ పెట్టి ఉంటే ఇంకా ఏ స్థాయిలో ఉండేదో.

## మైనర్ బాలిక పై ఆత్యాచారం, హత్య

**విద్యార్థుల నిరసన ర్యాలీ**

నంద్యాల, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

నంద్యాల జిల్లా ముచ్చుమర్రి లో మైనర్ బాలిక పై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన దుండగులను వెంటనే శిక్షించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. కోవెలకుంట్ల పట్టణంలో ఎస్ఎఫ్ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన ర్యాలీ చేపట్టారు విద్యార్థులు గ్రామపంచాయతీ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి దోషులను కఠినంగా శిక్షించాలని నినాదాలు పలికారు అనంతరం సిఐటియు నాయకులు సుధాకర్ మాట్లాడుతూ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వారిని వెంటనే ఎన్కౌంటర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ... భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు ... బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అమరావతి నుంచి తిరుమల వరకు పాదయాత్ర రాజధాని రైతులు

అమరావతి, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

అమరావతినుంచి తిరుమల వరకు పాదయాత్ర చేస్తున్న రాజధాని రైతులు నేడు అలిపిరికి చేరుకున్నారు. సైకో పాలన పోతే తిరుమల కొండకు వస్తామని మొక్కుకుననామని వారు తెలిపారు. అమరావతి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు కాలినడకతో వచ్చి ముక్కు తీర్చుకుంటామని వెంకన్న సాక్షిగా శభదం చేశారు. శనివారం నాడు రైతులు మొక్కు తీర్చుకున్నారు. బాబు పాలనలో రాష్ట్ర అభివృద్ధి, మా భవిష్యత్తు, మా పిల్లల భవిష్యత్తు బాగుంటుందని రైతులు అన్నారు.

## వైసిపి కార్యకర్తపై దాడి

అళ్లగడ్డ, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

వైసిపి నాయకుడు భూమా కిషోర్ రెడ్డి దగ్గర పనిచేసే శ్రీనివాసులును ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భర్త భార్గవ్ రాం,అతని అనుచరులు కిడ్నాప్ చేసి, దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది.శ్రీనివాసులుని ఎమ్మెల్యే అఖిల ప్రియ ఇంటికి తీసుకెళ్ళి హింసించి, కొట్టరాని భూమా కిషోర్ రెడ్డి ఆరోపించారు.అఖిల ప్రియ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఆళ్లగడ్డలో అరాచకాలు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. బాధితుడికి తగిన న్యాయం చేయాలని,దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.భాడితుడు నంద్యాల సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## ఎమ్మెల్యేలను మేము బీజేపీలో అందుకే చేర్చుకోవట్లేదు..

**రఘునందన్ షాకింగ్ కామెంట్స్**

హైదరాబాద్, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై మెదక్ ఎంపీ రఘునందనరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏడు నెలల్లో గులాబీ రంగు మూడు వర్ణాలు అయింది తప్ప. పాలనలో మార్పు లేదని విమర్శించారు. రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతోన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ కు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పదవికి రాజీనామా చేస్తేనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బీజేపీలో చేర్చుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీలో చేరటానికి చాలా మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ కార్యాలయంలో మీడియాతో రఘునందన్ మాట్లాడుతూ. ఉప ఎన్నికకు సిద్ధంగా ఉంటేనే చేర్చుకుంటామని టచ్‌లో ఉన్న ఎమ్మెల్యేలకు చెప్పామని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను అరెస్ట్ చేయటానికి రేవంత్ సర్కార్ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడిన సంబంధిత మంత్రులను అరెస్ట్ చేయటానికి మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శలు చేశారు. ఏడు నెలల్లో,ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్, యూ ట్యాక్స్ రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. ఎన్నికల హామీ మేరకు వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతు భరోసా కోసం పోరాటం చేయాలని కార్యవర్గ సమావేశాల్లో తీర్మానించామని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండాలని నిర్ణయించామని చెప్పారు. నిరుద్యోగులపై ప్రతిపక్షంలో ఒకమాట.. అధికారంలో వచ్చాక మరోమాట కాంగ్రెస్ మాట్లాడుతోందని చెప్పుకొచ్చారు. ఓటమి భయంతోనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తోందని చెప్పారు. నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతికి రూ.4,116 లేవు కానీ. సీఎం రేవంత్ రూ. 4 లక్షలు నెల జీతం తీసుకుంటున్నాడని చెప్పారు. దేశంలో ఎక్కువ నెల జీతం రేవంత్ తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వలేదని ఎంపీ రఘునందనరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఒడిషాలో రోడ్డు ప్రమాదం

**పాతబస్తి వాసులు ముగ్గురు మృతి..పలువురికి గాయాలు**

హైదరాబాద్, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-



పుణ్యక్షేత్రాల దర్శన%శీ% కోసం కు 13 రోజుల టూర్ కు ఈ నెల 8తేదీ ఛత్రినాక ప్రాంతం నుండి 23మంది బయలుదేరారు..శుక్రవారం పూరి దర్శనము చేసుకొని అక్కడి నుండి బయల్దేరి కోణార్క్ వెళ్తున్నప్పుడు శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదం గురించి చత్రినాకా లోకి కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చింది. ఉదయ్ సింగ్, క్రాంతి బాయ్, ఉప్పలయ్యలను మృతి చెందారు. మిగతా వారికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను బరిపద్ద మయూర్ బంజ్ ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు.

## కేటీఆర్ తీరుపై ఓయూలో విద్యార్థుల నిరసన

హైదరాబాద్, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-

కేటీఆర్ తీరును నిరసిస్తూ ఓయూలో టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసనకు దిగారు.వారిని పోలీసులు అరెస్ట్ చేసారు. కేటీఆర్ నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నాడని వారు ఆరోపించారు. ఉద్యోగాలను అడ్డుకుంటున్నాడని కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసే ప్రయత్నం చేసారు. నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను అరెస్టు చేసారు పోలీసులు..

## జైల్‌లో పరిచయం... గంజాయి స్మగ్లింగ్

**ఒరిస్సా టూ వేములవాడ**

కరీంనగర్, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

యువత బతుకును నాశనం చేస్తున్న గంజాయి, డ్రగ్స్ ను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతుంది. గంజాయి వాసన లేకుండా సమూలంగా నిర్మూలించేందుకు పోలీసులు నిఘా పెట్టగా ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వేములవాడలో మొన్న గంజాయి ముఠా పట్టుబడగా, తాజాగా ధర్మపురి లో మరో ముఠా పట్టుబడింది.ఒడిశా వయా ఏపీ మీదుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు గంజాయి సప్లై చేస్తూ యువత బతుకు ఆగం చేస్తున్న స్మగ్లర్ ల ఆటపట్టిస్తున్నారు పోలీసులు. వారం రోజుల్లో రెండు ముఠాలకు చెందిన ఆరుగురిని పోలీసులు అరెస్టు చేసి దాదాపు 20 కిలోల ఎండు గంజాయిని, కొంత నగదును స్వాధీనం చేసుకున్నారు.దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడలో వారం రోజుల క్రితం గంజాయి స్మగ్లర్ ఒడిస్సా కు చెందిన పుర్ధి బిర్సా పోలీసులు అరెస్టు చేసి 14 కిలోల 590 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అది మరిచిపోకముందే తాజాగా ధర్మపురి పోలీసులకు మరో ముఠా పట్టుబడింది. ధర్మపురి లో పట్టుబడ్డ ముఠాకు చెందిన ఐదుగురిని పోలీసులు అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. పట్టుబడ్డ వారి నుంచి 6.03 కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్ లు, 3500 నగదు స్వాధీనం చేసుకున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్పీ అశోక్ కుమార్ సమక్షంలో అరెస్టు అయిన గంజాయి స్మగ్లర్ లను చూపించి వివరాలు వెల్లడించారు. ధర్మపురి మండలం దొంతాపూర్ కు చెందిన దుర్గం రాము, సునర్కాని అజయ్, మగ్గిడి గ్రామానికి చెందిన దుర్గం సంజయ్, రాయపట్నం కు చెందిన బత్తిని చందు,గొల్ల వెంకటేష్ ముఠాగా ఏర్పడి గంజాయి స్మగ్లింగ్ తోపాటు విక్రయిస్తున్నారని ఎస్పీ తెలిపారు.ఈ ఐదుగురు ఒడిస్సా లో గంజాయి పండించే దినేష్ కుమార్ నాయక్ నుంచి ఏపి విజయనగరం కు చెందిన గుజ్జల పురుషోత్తం ద్వారా కొనుగోలు చేసి ధర్మపురి తోపాటు పలు ప్రాంతాల్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని చెప్పారు. ఈనెల 4న బత్తిని చందు, గొల్ల వెంకటేష్, దుర్గం రాము లపై ధర్మపురి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి చందు, వెంకటేష్‌లను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపామని తెలిపారు. పరారీలో ఉన్న రాము కోసం గాలిస్తుండగా ధర్మపురి మండలం బుద్దేష్‌పల్లి వద్ద రాము తోపాటు ఒడిస్సా కు చెందిన దినేష్ కుమార్ నాయక్, విజయనగరం కు చెందిన గుజ్జల పురుషోత్తం చిక్కారని తెలిపారు. అజయ్, దుర్గం సంజయ్ పరారీలో ఉన్నట్లు ప్రకటించారు.రెండేళ్ల క్రితం ఒడిశా చెందిన దినేష్ కుమార్ నాయక్, ఏపీకి చెందిన పురుషోత్తం ముఠాతో పరిచయం ఏర్పడిందని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అప్పటినుంచి ముఠా సభ్యులు ఒడిశా రాయగడ్ రైల్వే స్టేషన్ కు వెళ్లి అక్కడ దినేష్ కుమార్ నాయక్ నుంచి పురుషోత్తం ద్వారా గంజాయిని కొనుగోలు చేసి జగిత్యాల జిల్లాకు తరలించి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని చెప్పారు. రెండేళ్లుగా ఈ అక్రమ దందా సాగిస్తున్నట్లు తమ విచారణలో తేలిందని ఎస్పి తెలిపారు. ముఠా పై ధర్మపురి లో %చీణూూ-1985రూష్ జతీ.అశీ 219/2024 బ/ం 20 (ఎ) (అఅ) (దీ) చీణూూ% చట్టం క్రింద కేసు నమోదు చేశామని పీడీ యాక్ట్ అమలు చేస్తామని ఎస్పీ చెప్పారు.గంజాయి ముఠాలో ఏ2 గా దినేష్ కుమార్ నాయక్, %్రూ%3 గుజ్జల పురుషోత్తం గతంలో రాయగడ పీఎస్‌లో ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసులో జైలుకు వెళ్లగా, ఇద్దరికీ రాయగడలో జైల్ లో పరిచయం ఏర్పడిందని ఎస్పీ తెలిపారు. ఆ పరిచయంతో జైలు నుంచి బయటికి వచ్చాక మళ్లీ గంజాయి స్మగ్లింగ్ దందా సాగిస్తూ ధర్మపురి పోలీసులకు చిక్కారని తెలిపారు. ఇద్దరిపై ఒడిశా లో, విజయనగరం %+ౌ% పోలీస్ స్టేషన్‌లో పలు కేసులు ఉన్నట్లు తెలిపారు.గంజాయి డ్రగ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడ%శీ% జరుగుతుందని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఓ వైపు గంజాయి పై ఉక్కుపాదం మోపడం తోపాటు గంజాయి డ్రగ్స్ వినియోగంతో ఉత్పన్నమయ్యే పరిణామాల పై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. యువత, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీ (ఏడీసీ)లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జగిత్యాల ను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తామని ఎస్పీ చెప్పారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ లకు లేదా డయల్ 100 కు అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.

## జంట హత్యల కేసులో నిందితుడు అరెస్టు

వరంగల్, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

వరంగల్ జిల్లాలో జంట హత్యల కేసులో నిందితుడు నాగరాజును అరెస్టు చేసినట్టు డీసీపీ రవీందర్ తెలిపారు. చెన్నారావుపేట మండలం పదహారు చింతల్తండాలో జరిగిన దారుణ ఘటన వివరాలను నర్సంపేట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ వెల్లడించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయి దక్కట్లేదనే హత్యలు చేశాడు. 9వ తరగతి నుంచి అమ్మాయి దీపిక , ఆటో డ్రైవర్ మేకల నాగరాజు అలియాస్ బన్నీతో పరిచయం ఉంది. అమ్మాయి మేజర్ అయ్యాక ఎవరికీ తెలియకుండా పెళ్లి చేసుకున్నారు. కొన్ని రోజుల తర్వాత అతనితో ఉండలేనని దీపిక పుట్టింటికి వచ్చేసింది. దీపిక దక్కకపోవడానికి తల్లిదండ్రులు బానోతు శ్రీనివాస్, సుగుణ, కారణమని వారిపై కక్ష పెంచుకుని నాగరాజు హత్య చేశాడు. అందరినీ చంపేద్దామనే తెల్లవారుజామున వేట కొడవలి తీసుకొని యువతి ఇంటికి వెళ్లాడు. బయట నిద్రిస్తున్న శ్రీనివాస్, సుగుణలపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. తల్లిదండ్రుల కేకలు విని బయటకు వచ్చిన దీపిక, మదన్లాల్లపై కూడా దాడి చేశాడు. దాడి తర్వాత అడ్డొచ్చిన వారిని బెదిరించి అక్కడి నుంచి పరారయ్యాడు. నిందితుడికి ఎవరూ సహకరించలేదు. హత్య జరిగిన తర్వాత పోలీసులు త్వరగా స్పందించారు. చట్టప్రకారం నిందితుడికి శిక్ష పడేలా చూస్తామని అయన అన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# విశాఖపై చంద్రబాబు ఫోకస్





**విశాఖపట్టణం, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-**

మహా విశాఖ నగరం తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక నగరం.. సిటీ ఆఫ్ డెస్టినీగా చెప్పే ఈ సాగర నగరం రాజకీయంగా ఎంతో ప్రధానం. ఉత్తరాంధ్రలో కీలక నగరం రాష్ట్రానికి ఆయువు పట్టు. అందుకే ఈ నగరాన్ని గత ప్రభుత్వం పరిపాలనా రాజధానిగా చేసుకుంది. అదే సమయంలో విశాఖను ఆర్థిక రాజధానిగా మార్చి విశ్వనగరంగా తీర్చిదిద్దాలనేది ప్రస్తుత సీఎం చంద్రబాబు ఆలోచన. గత, ప్రస్తుత ప్రభుత్వాలు వేటికవే విశాఖలో తమ బ్రాండ్ ప్రమోట్ చేసుకోవాలని చూసినా, విశాఖ వాసులు మాత్రం చంద్రబాబు బ్రాండ్‌కే పట్టం కడుతున్నారు. అందుకే చంద్రబాబు ఎప్పుడూ విశాఖను తన మానస పుత్రికగా భావిస్తుంటారు. ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు స్వీకరించిన సీఎం చంద్రబాబు.. సరిగ్గా నెల రోజుల తర్వాత విశాఖలో అడుగుపెట్టారు. ఏదో సాదాసీదా పర్యటనగా కాకుండా%ో% విశాఖ అభివృద్ధే అజెండాగా తన తొలి పర్యటనను మల్చుకున్నారు చంద్రబాబు. విశ్వనగరంగా విశాఖను తీర్చిదిద్దాలనే తన ప్రణాళికను వేగవంతం చేయడంలో భాగంగా తొలి పర్యటనలోనే భోగాపురం విమానాశ్రయ పనులను పర్యవేక్షించారు సీఎం. అటు విశాఖ నగరానికి శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకాన్ని సమీక్షించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రకు తాగు, సాగునీటి సమస్య పరిష్కరించొచ్చనేది చంద్రబాబు ఆలోచన. అందుకే ఒకే సమయంలో అటు పోలవరం ప్రాజెక్టు పనులతోపాటు విశాఖ అభివృద్ధిపైనా దృష్టిపెట్టారు చంద్రబాబు. ఇక తాజాగా విశాఖను ఫిన్‌టెక్ జోన్‌గా అభివృద్ధి చేయాలనే తన భవిష్యత్ ప్రణాళికలను తెరమీదరకు తెచ్చారు చంద్రబాబు. చంద్రబాబు అధికారంలో ఉండగా విశాఖపై ఎప్పుడూ ప్రత్యేక ఫోకస్ చేస్తుంటారు. ఒకసారి సీఎంగా ఉండగా ఒకే ఏడాదిలో 16 సార్లు విశాఖను సందర్శించారంటే విశాఖ నగరానికి ఆయన ఎంత ప్రాధాన్యమిస్తారనేది ఊహించొచ్చు. అందుకే విశాఖవాసులు ఎన్నడూ చంద్రబాబు వెంటే ఉంటామని చాటుతుంటారు. 2019లో రాష్ట్రం మొత్తం టీడీపీ తుడిచిపెట్టుకుపోయినా, విశాఖ నగరంలో నాలుగుస్థానాల్లో గెలిపించి మేమున్నామని భరోసా ఇచ్చారు. ఇక తాజా ఎన్నికల్లోనూ విశాఖలో కూటమికి.. ముఖ్యంగా టీడీపీకి బంపర్ మెజార్టీలు కట్టబెట్టారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గాజువాక ఎమ్మెల్యేను గెలిపిస్తే%ో% మూడో మెజార్టీతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును గెలిపించారు విశాఖ వాసులు. ఈ రెండు నియోజకవర్గాలు మహా విశాఖనగరంలో అంతర్భాగమే కావడం విశేషం. ఇక గత ప్రభుత్వం ఎప్పుడూ విశాఖను పరిపాలనా రాజధాని చేస్తామని చెబుతూనే ఉండేది. కానీ, స్థానికులు మూడో రాజధానిగా విశాఖను వద్దనుకున్నారని అసెంబ్లీ ఎన్నికల్లో తేలిపోయింది. ఉత్తరాంధ్రలో కీలక నేతలంతా ఓటమి పాలవడం కూడా వైసీపీపై స్థానికుల వ్యతిరేకతకు నిదర్శనమని విశ్లేషిస్తున్నారు పరిశీలకులు. ఈ కారణంతోనే చంద్రబాబు తాజా పర్యటనలో విశాఖపై మరింత ఫోకస్ చేశారు. అటు అనకాపల్లి నుంచి ఇటు విజయనగరం జిల్లా సరిహద్దుల వరకు విస్తరించిన విశాఖ మహానగరంలో వివిధ పనులపైనే ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. తాజా పర్యటన ద్వారా విశాఖకు తాను ఎంత ప్రాధాన్యమిస్తున్నానే విషయం మరోసారి ఆవిష్కరించిన చంద్రబాబు.. నగర వాసుల్లో సరికొత్త ఆశలు, ఆకాంక్షలు రేపారు.

# టిడిపిలో చేరేందుకు వైసిపి ఎమ్మెల్సీల మొగ్గు

**విజయవాడ, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-**



రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించిన తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో పూర్తిస్థాయి మెజారిటీతో కొనసాగుతోంది. శాసనసభలో ఏ బిల్లు అయినా సులభంగా పాస్ చేసుకునే బలం కూటమికి ఉంది. గత ఐదేళ్లు అధికారాన్ని అనుభవించిన వైసీపీ దారుణ పరాభవంతో 11 సీట్లకు మాత్రమే పరిమితమైంది. అయితే, వైసీపీకి శాసనమండలిలో మాత్రం బలం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఏవైనా కీలక బిల్లులను పాస్ చేయించుకోవాలంటే శాసన మండలిలో కూడా ఆమోదం తప్పనిసరి. ప్రస్తుత పరిస్థితుల్లో శాసనమండలిలో వైసీపీకి బలం ఉండడంతో అధికార కూటమి ప్రభుత్వానికి కొంత ఇబ్బంది తప్పదు అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కూటమి నేతలు శాసనమండలలోనూ బలం పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్న పలువురు ఎమ్మెల్సీలపై టిడిపి దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గడిచిన ఐదేళ్లు అధికారం ఉన్నప్పటికీ తమను కనీసం పట్టించుకోలేదన్న భావన చాలా మంది ఎమ్మెల్సీలలో ఉంది. అటువంటి వారంతా ఇప్పుడు అధికార తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అటువంటి వారిపైన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి చేర్చుకునేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్సీలుగా ఉన్నప్పటికీ కనీసం గౌరవం, గుర్తింపు దక్కకపోవడం పట్ల అవమాన భారంతో ఉన్న పలువురు ఎమ్మెల్సీలు ప్రస్తుత అధికార తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సంసిద్ధులవుతున్నారు. ఈ క్రమంలోనే తమకు సన్నిహితంగా ఉండే మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా టిడిపిలో చేరేందుకు రాయబారాలను పంపుతున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్సీలు ఈ మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రులను కలిసి తమ ఆలోచనలను వారికి తెలియజేస్తున్నారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీకి చెందిన కీలక నేతలు, మంత్రులను కలిసి మాట్లాడినట్లు చెబుతున్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం బుధవారం రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అధికారంలో ఉన్న ఐదేళ్లు తమకు ప్రాధాన్యం ఇవ్వలేదని, ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి ఉద్ధరించామన్నట్టుగా చూశారని ఓ ఎమ్మెల్సీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం గమనార్హం. అధికారంలో ఉన్నంతకాలం జగన్ తమతో ఒక్కసారి కూడా ప్రత్యేకంగా కూర్చుని మాట్లాడిన దాఖలాలు లేవని అసంతృప్త ఎమ్మెల్సీలు ప్రస్తావిస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత మాత్రమే జగన్ తమతో ప్రత్యేకంగా మాట్లాడినట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇప్పుడు కూడా తమ అవసరం వచ్చింది కాబట్టి పిలిచారని, అది కూడా తమ గురించి కాకుండా మండలిలో తన కోసం నిలబడాలని చెప్పినట్లు పలువురు ఎమ్మెల్సీలు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం ఐదుగురు ఎమ్మెల్సీలు తమకు తెలిసిన మంత్రుల ద్వారా టిడిపిలో చేరేందుకు రాయబారాలు నెరపుతున్నారు. ఇదే ఆలోచనలో మరింత మంది ఎమ్మెల్సీలు ఉన్నట్లు చెబుతున్నారు. కొంతమంది టిడిపి మంత్రుల ద్వారా పార్టీలో చేరేందుకు అవకాశం కల్పించాలంటూ కోరుతున్నారు. మరి కొంతమంది వచ్చి కలుస్తామంటూ మంత్రులకు వర్తమానాన్ని పంపిస్తున్నారు. అదే సమయంలో వైసీపీ మద్దతుతో గెలిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీల్లో కూడా ఇద్దరూ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. అయితే, ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకునే విషయంలో తెలుగుదేశం పార్టీ ఆచితూచి వ్యవహరిస్తోంది. గడిచిన ఐదేళ్లలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించిన, ఇబ్బందులకు గురి చేసిన వారి విషయంలో మాత్రం తెలుగుదేశం పార్టీ కఠినంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అటువంటి నాయకులను పార్టీలో చేర్చుకునేందుకు చంద్రబాబు కూడా ఆసక్తి చూపించడం లేదని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా వైసీపీలో ఎమ్మెల్సీలుగా ఎన్నికై ఎన్నికల సమయంలో ఆయా స్థానాలకు రాజీనామా చేసి పలువురు టిడిపిలో చేరారు. వీటిలో రెండు స్థానాలకు కొద్ది రోజుల కిందట అధికారులు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే, వైసీపీ నుంచి అభ్యర్థులెవరు నామినేషన్ దాఖలు చేయకపోవడంతో టిడిపి నుంచి సి రామచంద్రయ్య, జనసేన నుంచి హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఏపీఎఫ్ డీసీ పోస్టు రగడ...

**విజయవాడ, జూలై 13 పీపుల్స్ మోటివేషన్**

ఏపీలో ప్రభుత్వ అధికారుల నియామకాలే వివాదాస్పదంగా మారాయనుకుంటే నామినేటెడ్ పదవుల వ్యవహారంపై కూడా చర్చగా మారింది. ఏపీలో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటై నెలరోజులు గడిచింది. కొత్త ప్రభుత్వం కుదురుకునే క్రమంలో అధికారుల బదిలీలు, పోస్టింగులు జరుగుతున్నాయి. ఈ కసరత్తే ఇంకా పూర్తిగా కొలిక్కి రాలేదు.

కలెక్టర్ల బదిలీలు, పోస్టింగ్ వ్యవహారాలపై ఇప్పటికే రకరకాల విమర్శలు ఎదురయ్యాయి. కీలక నియామకాల్లో ఇంటెలిజెన్స్ వైఫల్యంతో పాటు కొందరు అధికారుల పాత్రపై సందేహాలు వ్యక్తమయ్యాయి. గోపాలకృష్ణ ద్వివేది వంటి అధికారులకు పోస్టింగ్ ఇచ్చి తర్వాత జీఏడిలో రిపోర్ట్ చేయాలని మరో జీవో జారీ చేశారు. అధికారుల పోస్టింగ్ కసరత్తు పూర్తి కాకముందే నామినేటెడ్ పదవుల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఐదేళ్లు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆలోచనగా ఉంది. పార్టీతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి ఫీడ్ బ్యాక్ ఫారం పంపి ఆ ప్రాంతంలో కృషి చేసిన నాయకుల్ని గుర్తించే పని చేపట్టారు. ప్రతి జిల్లాలో మండల స్థాయి, నియోజక వర్గ స్థాయి, నగర స్థాయిలో నాయకుల్ని గుర్తించే కసరత్తును ఇప్పటికే టీడీపీ ప్రారంభించింది. పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు పార్టీ కోసం నిలబడిన వారిని గుర్తించే ప్రయత్నం చేస్తోంది. త్వరలో నామినేటెడ్ పదవుల్ని భర్తీ చేయనుండటంతో ఎవరికి వారు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఏపీ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోస్టు కోసం సినీ ప్రముఖులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో వైసీపీలో కీలంగా వ్యవహరించిన ఘట్టమనేని ఆదిశేషగిరి రావు పేరు తెరపైకి వచ్చింది. టీడీపీ ముఖ్య నాయకుడి సిఫార్సుతో ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఆదిశేషగిరి రావుకు ఇస్తారనే ప్రచారం ఫిలిం ఇండస్ట్రీ వర్గాల్లో జరుగుతోంది. తెలుగుదేశం పార్టీకి చెందిన కీలక నాయకుడి సిఫార్సుతో ఈ పోస్టు కోసం ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలియడంతో టీడీపీ అనుకూలురైన సినీ ప్రముఖుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉంది. టీడీపీతో పాటు బీజేపీ, జనసేనలు కూడా ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా నటుడు కావడంతో పరిశ్రమపై ఆయనకు పూర్తి అవగాహన ఉంటుంది. సినీ పరిశ్రమకు సంబంధించిన వ్యవహారాలకు కూడా జనసేనకు మంత్రి కందుల దుర్గేష్ బాధ్యుడిగా ఉన్నారు. ఏపీ ఎఫ్‌డిసి వంటి నియామకాలపై అందరికి అమోదయోగ్యమైన వ్యక్తిని నియమించాలనే చర్చ హైదరాబాద్ ఫిలిం సర్కిల్స్‌లో జరుగుతోంది. ఏపీ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ పదవి కోసం సినీ ప్రముఖులు చాలామంది ప్రయత్నాల్లో ఉన్నారు. ప్రముఖ నిర్మాత చలసాని అశ్వనీదత్ ద్వారా కేఎస్ రామారావు, వంటి వారు ఆ పదవిని ఆశిస్తున్నారు. ప్రసన్న కుమార్ వంటి ఒకరిద్దరు కూడా టీడీపీ ప్రభుత్వంలో తమకు అవకాశం కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదిశేషగిరి రావు పేరు తెరపైకి రావడం, ఆయనకు టీడీపీ ముఖ్య నాయకుడు సిఫార్సు చేస్తున్నారనే ప్రచారాలతో సినీ వర్గాలు పెదవి విరుస్తున్నాయి. వైసీపీలో కొనసాగి, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నా వ్యక్తిని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పదవి ఇవ్వాలని భావించడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. చంద్రబాబుకు తెలిసే ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారా? ఆయన ప్రమేయం లేకుండానే జరుగుతున్నాయా అనే సందేహాలు సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. గత ఐదేళ్లలో సినీ పరిశ్రమను చిన్న చూపు చూసేలా వ్యవహరించారని, ఇప్పుడు కూడా అదే తరహాలో నిర్ణయాలు ఉంటున్నాయని వాపోతున్నారు. ఈ అంశంపై జనసేన అధినేత దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఇండస్ట్రీ ప్రముఖులు భావిస్తున్నారు.

## సూర్యా ఫ్యాన్సీలో అగ్ని ప్రమాదం

**తిరుపతి, జూలై 13 పీపుల్స్ మోటివేషన్**

గూడూరు పట్టణంలోని కుమ్మరి వీధిలో ఉన్న సూర్య ఫ్యాన్సీలో ఈ తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది, ఈ అగ్ని ప్రమాదాన్ని గల కారణాలు తెలియాల్సి ఉంది, షార్ట్ సర్క్యూట్ గా భావిస్తున్నారు, అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు, గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న ఫ్యాన్సి షాపులో మొదలైన అగ్ని మూడో అంతస్తు వరకు వ్యాపించి పొగలు వస్తుండటం తో చుట్టుపక్కల ప్రజలు భయాందోళన గురయ్యారు, కుమ్మర వీధిలో అనేక నివాస,వ్యాపార సముదాయాలు అక్రమంగా నిర్మించి వ్యాపారాలు చేస్తున్నారు అగ్ని ప్రమాదం లాంటి సంఘటన సంభవించినప్పుడు తక్షణం స్పందించే అగ్నిమాపక సిబ్బంది,ఇతర ప్రభుత్వ యంత్రాంగం ఈ ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది, కొన్ని సందర్భాల్లో అవకాశం కూడా లేకుండా ఉంది, ఏదైనా జరగరానిది జరిగితే ప్రాణాపాయం అధికంగా సంభవించే అవకాశం ఉన్నందున అక్రమ కట్టడాలు అలాగే అనుమతులు లేని వ్యాపారాలపై మున్సిపల్ అధికారులు ఇతర శాఖల అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు... గతంలో సూర్య ఫ్యాన్సీ పక్కనే ఓ నివాస సముదాయంలో ఇలాగే మంటలు చెల్లరేయడంతో భారీగా ఆస్తి నష్టం జరగడంతో పాటు చుట్టుపక్కల ప్రజలు కూడా భయాందోళన గురయ్యారు ఈ నివాస సముదాయం నిర్మాణం లో యాజమాన్యం అనేక అవకతవకలకు పాల్పడిందని ఆ సమయంలో ఇంట్లోనే వారు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారని ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

# ఏపీకి పరిశ్రమల క్యూ...

**తిరుపతి, జూలై 13 పీపుల్స్ మోటివేషన్**



పరిశ్రమలు, పెట్టుబడులు రావాలంటే సుస్థిరమైన ప్రభుత్వం రావాలి. ఆ రాష్ట్రంలో ఆర్థిక, పారిశ్రామిక విధానాలు సైతం ముఖ్య భూమిక వహిస్తాయి. ఆ తరువాతే ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు వాటిని ఆకర్షించగలవు. తెలుగు రాష్ట్రాలను ఒకసారి పరిశీలిస్తే.. పారిశ్రామికవేత్తలను ఆకర్షించే లక్షణాలు కేసీఆర్ హయాంలో కనిపించాయి. లక్షల కోట్ల పెట్టుబడులు, పరిశ్రమలు, ఐటీ కంపెనీలు వచ్చాయి. హైదరాబాదులో ఐటీ రంగానికి చంద్రబాబు బలమైన పునాదులు వేయగలిగారు. కానీ ఆయనను ద్వేషించిన కేసీఆర్ సైతం ఐటి రంగాన్ని వద్దనుకోలేదు. మరింత ముందుకు తీసుకు వెళ్లడం వల్లే తెలంగాణలో పరిశ్రమలు, పెట్టుబడులు, ఐటీ కంపెనీలు వచ్చి పడ్డాయి. అయితే గత ఐదు సంవత్సరాలుగా వైసిపి పరిశ్రమలను ఆకర్షించడంలో విఫలమయ్యింది. దీంతో జీరో ప్రయత్నం నుంచి చంద్రబాబు ప్రారంభించాల్సి వచ్చింది. అందుకే ఆయన గట్టిగానే ప్రయత్నాలు ప్రారంభించారు. ఒక ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలను తర్వాత వచ్చే ప్రభుత్వం గౌరవిస్తేనే ఆ రాష్ట్రానికి విశ్వసనీయత ఉంటుంది. కానీ ఈ విషయంలో ఏపీ నష్టపోయింది. చంద్రబాబుకు పేరు వస్తుందన్న కోణంలోనే అమరావతిని జగన్ సర్కార్ నిర్వీర్యం చేసిందన్న విమర్శలు ఉన్నాయి. కేవలం రాజధానే కాకుండా.. నాడు చంద్రబాబు తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని వ్యతిరేకించారు జగన్. అందుకే పెట్టుబడిదారుల విశ్వసనీయతను కోల్పోయింది ఈ రాష్ట్రం. జగన్ ప్రభుత్వం కూడా పరిశ్రమలు, పెట్టుబడులపై పెద్దగా ఆసక్తి చూపలేదు అన్న విమర్శ ఉంది. దీనికి తోడు చాలా పరిశ్రమలు ఏపీ నుంచి తరలిపోయాయి. దీంతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రాలేదు. ఇప్పుడు అదే ఏపీకి శాపంగా మారింది. చంద్రబాబు గట్టిగా ప్రయత్నిస్తున్నా పారిశ్రామికవేత్తలు ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. ముందుగా వారికి ఆంధ్రప్రదేశ్ పై నమ్మకం ఏర్పడితేనే వారు పెట్టుబడులు పెడతారు. ఆ విశ్వాసాన్ని కల్పించే పనిలో పడ్డారు చంద్రబాబు. పారిశ్రామికవేత్తలకు పూర్తి భరోసా ఇస్తున్నారు. రాయితీలు, భూములు కేటాయించేందుకు సిద్ధపడుతున్నారు. పారిశ్రామికవేత్తలను మోటివేట్ చేసేందుకు చంద్రబాబు చేయని ప్రయత్నం అంటూ లేదు. రాజకీయాలకు అతీతంగా పరిశ్రమలను, పెట్టుబడులను ప్రోత్సహిస్తారని చంద్రబాబు పై నమ్మకం ఉంది. కానీ గత ఐదేళ్లుగా జరిగిన నిర్వాకం అందరికీ తెలిసిన విషయమే. అందుకే పారిశ్రామికవేత్తలకు ఒక రకమైన అప నమ్మకం ఏర్పడింది. వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఏర్పడింది. వేల కోట్లు పెట్టుబడులు పెట్టిన వారు.. తరువాత వచ్చే ప్రభుత్వాన్ని సైతం ఊహించగలరు. అప్పుడు కూడా జగన్ లాంటి సర్కార్ వస్తే తమ పరిస్థితి ఏంటని ఆలోచిస్తారు. అందుకే ఇప్పుడు చంద్రబాబు జగన్ ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రారని తరచూ ప్రకటనలు చేస్తున్నారు. నాడు జగన్ చంద్రబాబు సర్కార్ మొదలు పెట్టిన పనులు పూర్తి చేసి ఉంటే ఏపీకి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. కానీ జగన్ ఐదేళ్లుగా రాజకీయ అంశాలకే ప్రాధాన్యమిచ్చి.. పారిశ్రామిక రంగాన్ని నిర్లక్ష్యంగా విడిచి పెట్టేశారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తానని చెబితేనే చంద్రబాబుని ప్రజలు అధికారంలోకి తెచ్చారు. అదే సమయంలో చంద్రబాబు నుంచి అభివృద్ధిని కూడా ప్రజలు కోరుకుంటున్నారు. సంక్షేమంతో పాటు శాశ్వత అభివృద్ధి పనులు చేపడితేనే ప్రజలు చంద్రబాబును నమ్మే అవకాశం ఉంది. అందుకే చంద్రబాబు తన శక్తి యుక్తులను ఉపయోగిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అందులో భాగంగా పారిశ్రామిక రంగంపై దృష్టి సారించారు. పరిశ్రమల ఏర్పాటుతోనే ఈ రాష్ట్రం నిలబడగలదని గట్టిగా సంకల్పిస్తున్నారు. అయితే ముందుగా పారిశ్రామికవేత్తలకు ధైర్యం ఇచ్చే పనులు చేస్తున్నారు. ఇవి సత్ఫలితాలు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే 2014లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. నాడు పారిశ్రామిక విధానాల రూపకల్పన, అమలు చేయడం వంటి వాటి విషయంలో జాప్యం జరిగింది. ఇప్పుడు అటువంటి పరిస్థితి ఉండదని పారిశ్రామికవేత్తలకు భరోసా ఇవ్వడం ద్వారా ఆహ్వానిస్తున్నారు. మరి ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

# ఏపీకి పెద్ద బూస్ట్...

**విజయవాడ, జూలై 13 పీపుల్స్ మోటివేషన్**

ఏపీలో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ఐదు రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలో రూ. 60వేల కోట్ల పెట్టుబడితో చమురు శుద్ధి కర్మాగారం, పెట్రోకెమికల్ హబ్ ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. కేంద్రంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) ప్రభుత్వంలో కీలక మిత్రుడుగా చంద్రబాబు రాష్ట్రంలో ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై చర్చించేందుకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ( బీపీసీఎల్ ) ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం.. పెట్రోలియం రిఫైనరీ కోసం ఏపీలో మూడు ప్రధాన ప్రదేశాలపై చర్చించారు. వీటిలో శ్రీకాకుళం, మచిలీపట్నం, రామాయపట్నం ఉన్నాయి. జూలై 23న సమర్పించే బడ్జెట్‌లో రిఫైనరీకి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. స్థలాలను అంచనా వేసి, ఆపై ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియకు కనీసం రెండు నెలల సమయం పడుతుందని, బడ్జెట్‌లో రిఫైనరీ ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని ప్రకటించకపోవచ్చునని సంబంధిత వర్గాలు తెలిపాయి. రిఫైనరీ ఏర్పాటు చేయబోయే మూడు లొకేషన్లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉన్నందున ఈ ప్రకటన రాజకీయంగా సున్నితమైనదిగా చెప్పవచ్చు. చంద్రబాబుకు చెందిన 16 మంది ఎంపీలు బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వానికి అవసరమైన మద్దతును అందిస్తారు. రిఫైనరీ అనేది రాష్ట్ర విభజన సమయంలో చేసిన నిబద్ధత, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో నిర్దేశించింది. చట్టంలోని సెక్షన్ 93 ప్రకారం.. పదమూడవ షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా అవసరమైన అన్ని చర్యలను కేంద్రం తీసుకుంటుంది. అంతేకాదు.. ఐఓసీ లేదా హెచ్‌పీసీఎల్ నియమిత రోజు నుంచి ఆరు నెలలలోపు ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్‌ఫీల్డ్ ముడి చమురు శుద్ధి కర్మాగారం, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను స్థాపించే సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఏపీ పెట్రోకెమికల్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. రూ. 60వేల కోట్ల నుంచి రూ. 70వేల కోట్ల పెట్టుబడితో ఆయిల్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ స్థాపనను 90లో ప్రారంభించగా.. ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు 5వేల ఎకరాల భూమి అవసరం పడుతుంది. అందుకే, అవాంతరాలు లేని పద్ధతిలో రిఫైనరీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది

# జగన్ హయాంలో క్యాబినెట్ డమ్మీ

**విజయవాడ, జూలై 13 (పీపుల్స్ మోటివేషన్):-**

ఒక ప్రభుత్వం మంచి పేరు తెచ్చుకోవాలంటే యంత్రాంగమే కాదు.. మంత్రులు కూడా కీలకమే. మంత్రులు తమకు అప్పగించిన శాఖలపనితీరును సక్రమంగా నిర్వర్తిస్తే మంచి ఫలితాలు వస్తాయి. కానీ దురదృష్టవశాత్తు గత ఐదేళ్లలో మంత్రులు డమ్మీలుగా మారారు అన్న విమర్శ ఉంది. ఉమ్మడి ఏపీతో పాటు నవ్యాంధ్రప్రదేశ్ లో డమ్మీ క్యాబినెట్ గా వైసీపీ మంత్రులకు ఆ పేరు ఉంది. గత ఐదేళ్ల కాలంలో తమ సొంత శాఖలపై సమీక్షించిన వారు అతి కొద్ది మంది మాత్రమే. బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు లాంటి మంత్రులే తమ శాఖలపై సమీక్షలు నిర్వహించగలిగారు. కానీ మిగతా ఏ ఒక్కరు సమీక్షించిన దాఖలాలు లేవు. కనీసం ప్రెస్ మీట్ పెట్టేందుకు కూడా వారు సాహసించలేకపోయారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మంత్రులు ఎవరికి వారు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇది ప్రజల్లోకి బలంగా వెళ్తోంది. 2019 ఎన్నికల్లో జగన్ అధికారంలోకి వచ్చారు. అంతులేని మెజారిటీతో విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకత్వంతో విభేదించి తన సొంత ఇమేజ్ తో గెలుపొందారు జగన్. అయితే చంద్రబాబు పాలనా వైఫల్యమో.. లేకుంటే జగన్ వన్ చాన్స్ విన్నపమో తెలియదు కానీ.. రాష్ట్ర ప్రజలు ఆదరించారు. అంతులేని మెజారిటీతో గెలిపించారు. అయితే అది తన విజయమేనని జగన్ భావించారు. వీరెవరి ప్రమేయం లేదని తేల్చేశారు. అందుకే తన అడుగులకు మడుగులొత్తే క్యాబినెట్ ను రంగంలోకి దించారు. సీనియర్లకు మొండి చేయి చూపారు. జూనియర్లతో కథ నడిపించారు. మంత్రులకు సమీక్షలు చేసే అధికారం ఇవ్వలేదు. ప్రస్తుతం మాట్లాడే స్వేచ్ఛ కల్పించలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే బొమ్మరిల్లు తండ్రి మాదిరిగా వ్యవహరించారు జగన్. తాను రివ్యూ నిర్వహించారు. మంత్రులనుపక్కన పెట్టుకున్నారు. వారితో మాట్లాడించే కంటే.. తానే మాట్లాడారు. బయట సకల శాఖామంత్రిగా సజ్జల రామకృష్ణారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అంతకుమించి ఒక్క పని చేయలేదు. దాని పర్యవసానమే ప్రభుత్వ వైఫల్యంగా ప్రజలు భావించారు. ఈ ఎన్నికల్లో దారుణంగా దెబ్బ కొట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు సీఎంగా బాధ్యత చేపట్టారు. పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం హోదా కల్పించారు. నాలుగు కీలక శాఖలను అప్పగించారు. మరో 24 మందిని తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు. కానీ జగన్ లా వ్యవహరించలేదు చంద్రబాబు. మంత్రులకు స్వేచ్ఛ ఇచ్చారు. తమ శాఖలపై పట్టు పెంచుకోవాలని సూచించారు. దీనికి సమయం కూడా ఇచ్చారు. అవసరమైతే శిక్షణ కూడా ఇస్తామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పుకొచ్చారు. అయితే నాటి జగన్ క్యాబినెట్ ను చూస్తే.. నేటి చంద్రబాబు క్యాబినెట్ ను సరిపోల్చుకుంటే ఎన్నో రకాల మార్పులు తప్పకుండా కనిపిస్తాయి. కొత్త మంత్రుల వాయిస్ కూడా వినిపిస్తుంది. మంత్రులు అంటే రాజకీయ ప్రకటనలకు కాదు.. పాలనాపరమైన అంశాలకని చంద్రబాబు చాటి చెప్పారు. జగన్ హయాంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా కొడాలి నాని బాధ్యతలు చేపట్టారు. ఆయన తన సొంత శాఖ కంటే రాజకీయ అంశాలకే ప్రాధాన్యం ఇచ్చేవారు. రాజకీయ విమర్శలకే పరిమితం అయ్యేవారు. వివాదాస్పదంగా మారారు. సొంత శాఖ ప్రగతి పై ఎన్నడూ సమీక్షించిన దాఖలాలు లేవు. నాటి సీఎం నిర్వహించే సమావేశంలో అగ్ర తాంబూలం అందుకునే వారు. వైసీపీ విధానపరమైన నిర్ణయాలను ప్రకటించడమే కాదు, ప్రత్యర్థులపై విరుచుకుపడే బాధ్యతలను తీసుకునేవారు. అంతకుమించి ఇతర అంశాలను పట్టించుకునే వారు కాదు. చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్, జనసేన అధినేత పవన్.. వీరిని టార్గెట్ చేయడమే తన పనిగా భావించేవారు. జగన్ ప్రాపకం కోసం ఎంత మాటైనా అనేందుకు వెనుకడుగు వేసే వారు కాదు. అయితే ఇప్పుడు సీన్ మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించింది. మూడు పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. కొడాలి నాని శాఖను తీసుకుంటే.. ఇప్పుడు అదే శాఖను నాదెండ్ల మనోహర్ చూస్తున్నారు. స్వేచ్ఛగా రివ్యూలు జరుపుతున్నారు. ఆకస్మిక సందర్శనలు చేస్తున్నారు. గోదాములను పరిశీలిస్తున్నారు. పౌరసరఫరాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. గతంలో కొడాలి నాని ఇదే శాఖను నిర్వర్తించారు. ఎప్పుడైనా ఇలా చేశారా? సమావేశాలు జరిపారా? ఆకస్మిక సందర్శనలు జరిపారా? అంటే మాత్రం వైసిపి శ్రేణుల నుంచి సమాధానం కరువవుతోంది. క్యాబినెట్లో మంత్రుల తీరుపై స్పష్టత వస్తోంది. నాడు మంత్రులు డమ్మీ కాగా.. నేడు మాత్రం బాధ్యత కనిపిస్తోంది. ఇదే ప్రస్తుతం వైరల్ అంశం గా మారింది. ఇది కదా కావాల్సింది అని నెటిజెన్లు కామెంట్లు పెడుతున్నారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం । జూలై । 14 । 2024

జనరల్ న్యూస్ 07

# సిక్స్ ప్యాక్ స్టెరాయిడ్స్



హైదరాబాద్, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

కరోనా తర్వాత ఫిటినెస్ విషయంలో అందరిలోనూ శ్రద్ధ పెరిగింది. పల్లె, పట్టణాలు, చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వ్యాయామాలు చేస్తున్నారు. జిమ్ముల్లో చెమటోడుస్తున్నారు. శరీరాకృతి, దేహదారుఢ్యం కోసం యువతీ యువకులు విపరీతంగా కష్టపడుతున్నారు. ఇలా జిమ్ముల్లో కష్టపడే వారిని కొందరు కేటుగాళ్లు లక్ష్యంగా చేసుకుంటున్నారు. గంటల తరబడి చెమటోడుస్తూ వ్యాయమం చేసే బదులు.. స్టెరాయిడ్లు వాడితే సులభంగా ప్యాక్స్ పెంచొచ్చంటూ మాయమాటలు చెబుతున్నారు. తక్కువ సమయంలో అనుకున్న ఫలితం వస్తుందని నమ్మబలికిస్తూ.. పలువురిని వలలో వేసుకుంటున్నారు. ఇప్పుడు అలాంటి ఘటనే సికింద్రాబాద్‌లో చోటు చేసుకుంది. జిమ్ కు వెళ్లే యువతకు స్టెరాయిడ్స్ సప్లై చేసే ఖాసీం అనే వ్యక్తిని సికింద్రాబాద్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు అరెస్టు చేశారు. అతని దగ్గరున్న ఇంజక్షన్లు, టాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.జిమ్మో వర్కవుట్ చేసే యూత్ టార్గెట్గా స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నాడు ఖాసీం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ దందా కంటిన్యూ చేస్తున్నారు. ఇక సమాచారం అందడంతో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఖాసీం ఇంటిపై దాడి చేశారు. కార్డియక్ స్టిమ్యులేటింగ్ డ్రగ్ థెర్మిన్ ఇంజక్షన్లు, క్యాండీపేస్ -200 క్యాప్సుల్స్, పలు రకాల ట్యాబ్లెట్లు స్వాధీనం చేసుకోసుని ఖాసీంను కటకటాలకు పంపారు.అంతేకాదు భయంకరమైన విషయాలు వెల్లడించారు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు.

ఈ ఇంజక్షన్లను హార్ట్ సర్జరీ, పలు రకాల సర్జరీల్లో రక్తం పలుచబడేందుకు వాడతారని షాకింగ్ విషయాలు వెల్లడించారు. ఇలాంటి ఇంజక్షన్లు వాడడం ద్వారా గుండెపై తీవ్ర ఎఫెక్ట్ పడుతుందని, తద్వారా మరణిస్తారని చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. పోషక విలువలున్న ఆహారం తీసుకుంటూ వ్యాయామం చేయాలే తప్ప సిక్స్ ప్యాక్ కోసం ఇలాంటి అడ్డదారులు ఎంచుకోవద్దని సూచిస్తున్నారు అధికారులు. తిండి తింటేనే కండలొస్తాయి. మరి కండలు పెంచితే సరిపోద్దా.. కొవ్వు కరగాలంటే కష్టపడాలి.. వ్యాయామం చేయాలి. అప్పుడే బలానికి ఓ అర్థంపర్థం. కానీ ఆరోగ్యం కన్నా మజిల్ మేకింగ్‌పైనే ఎక్కువగా కాన్సంట్రేషన్ చేస్తోంది యువత. సల్మాన్ ఖాన్‌లా గుండీలు తీసి సిక్స్ ప్యాక్ బిల్డప్ కొట్టాలని చూస్తున్నారు. అలాంటి వాళ్లే ఇలా మోసపోతున్నారు. ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్ననారు. సో బీకేర్ ఫుల్.

## పులస క్రేజ్... మాములుగా లేదుగా

### 2 కేజీల పులస - రూ. 24 వేలు



కాకినాడ, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

రెండు కేజీల చేప ధర ఎంతుంటాది%ొ%! మహా అయితే 300 లేదా 400 ఉంటుంది. కానీ రెండు కేజీల చేప ఏకంగా రూ.24 వేలంట! నిజమే రెండు కేజీల చేప ధర ఏకంగా రూ.24 వేల ధర పలికింది. అది మామూల చేప కాదు%ొ% పులస చేప. కోనసీమ జిల్లాలో గోదావరి నదిలో చేపల వేటలో మత్స్యకారులకు చిక్కింది. ఆ మత్స్యకారుల పంట పండింది.గోదావరి వరదల సమయంలో మాత్రమే అరుదుగా దొరికే పులస చేప శుక్రవారం కోనసీమ జిల్లాలో మత్స్యకారుల వలకు చిక్కింది. దీంతో ఆ మత్స్యకారుల ముఖాల్లో ఆనందం అంతుపట్టని విధంగా ఉంది సంతోషంతో గోదావరి నది ఒడ్డుకు వచ్చిన వెంటనే చేపను బేరం పెట్టారు. తమకు తెలిసిన వాళ్లకు ఫోన్ చేసి మరి బేరం ఆడారు. కేవలం రెండు కేజీల పులస చేపను ఆ మత్స్యకారులు ఏకంగా రూ.24 వేలకు అమ్మారు.కోనసీమ జిల్లా మలికిపురం మండలం రామరాజులంక బాడవలో శ్రీను అనే మత్స్యకారుడు, మరో మత్స్యకారుడితో కలిసి చిన్న బోటుపై శుక్రవారం చేపల వేటకు గోదావరి నదిలోకి వెళ్లాడు. వేటకు వెళ్లిన కొద్ది సమయానికే వారికి గోదావరి వరదల సమయంలో మాత్రమే దొరికే అత్యంత అరుదైన పులస చేప దొరికింది. దీంతో ఆ మత్స్యకారులు చేపలు వేట వేయకుండా అదృష్టం కలిసి వచ్చిందనుకొని ఒడ్డుకు చేరుకున్నారు. అప్పటికే పులస చేప దొరికిందని ఓ వ్యక్తికి సమాచారం ఇవ్వడంతో అతను తనకు తెలిసిన వారికి ఫోన్ చేసి బేరం ఆడుతూ%ొ% ఆ పులస చేపతో మత్స్యకారులు వస్తున్న బోటు వైపు వెళ్లాడు. మత్స్యకారుల బోటు ఒడ్డుకు వచ్చింది. బోటు మీద నుంచి మత్స్యకారులు ఇంకా దిగనే లేదు. చేప బేరం ఆడుతూ వచ్చిన వ్యక్తి అక్కడికి చేరుకున్నాడు. ఒడ్డున బోటు నిలిపివేసి ఇద్దరు మత్స్యకారులు బోటుపైనే ఉన్నారు. వారి దగ్గరకు వచ్చిన మత్స్యకారుడు ఫోన్‌లో చేప కేజీన్నర వస్తుందని%ొ% అంతకంటే దాటుతుందని, చేప బాగుందని అవతల వ్యక్తికి ఫోన్‌లో చెప్పాడు. అలాగే మత్స్యకారులను ధర ఎంతని అడిగాడు. దీంతో ఏముందీ రూ.30 వేల అని పులస చేప ధర చెప్పాడు.ఇదే మొదటి చేప అని%ొ%. ఎక్కడ పడలేదని, ఇక్కడే పడిందని మత్స్యకారులు చెప్పారు. మీకు తెలుసు కదా పులస చేప ధర ఎంత ఉంటుందో అని మత్స్యకారులు అన్నారు. అయితే ఫోన్ మాట్లాడుతూ వచ్చిన వ్యక్తి మొదట రూ.23 వేలుకి అడిగాడు. వారు అలా కుదరదన్న అనే సరికి%ొ% మరో వెయ్యి కలిపి రూ.24 వేలుకి ఇచ్చేయండి అడిగాడు. దీంతో మత్స్యకారులు ఆ చేపను రూ.24 వేలకు అమ్మారు. అయితే ఈ చేపను అప్పనరామునిలంక మాజీ సర్పంచ్ కొనుగోలు చేశారు. దీని బరువు తూకం వేస్తే రెండు కేజీలు వచ్చింది.

**పులస చేప ప్రత్యేకతలు..**

వరదల సమయంలో సముద్రం నుంచి పులసలు గోదావరి నీటిలోకి ఎదురు ఈదుకుంటూ వస్తాయి. పులస చేప వర్షాకాలంలోని గోదావరి నదిలో మాత్రమే దొరుకుతుంది. ఇది చాలా రుచిగా ఉంటుంది. పుస్తెలు అమ్మి అయినా పులస తినాలనే సామెత కూడా బాగా ప్రాచుర్యం పొందింది. ఉభయ గోదావరి జిల్లాల్లో ఈ చేప ప్రసిద్ధి చెందింది. అయితే ఇదే చేప సముద్రంలో దొరికితే దానిని వలస చేప అంటారు. హుగ్లీ నదిలో కూడా ఈ చేప దొరుకుతుంది. అక్కడ హిల్సా అని పిలుస్తారు.

## వంశీ గాయాబ్..

విజయవాడ, జూలై 13, పీపుల్స్ మోటివేషన్

టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నెల రోజులు పూర్తవుతోంది. ఈ నెల రోజులు ప్రభుత్వ పాలనపై దృష్టి పెట్టిన ప్రభుత్వ పెద్దలు%ొ% ఇప్పుడు యాక్షన్‌లోకి దిగుతున్నట్లే కనిపిస్తోంది. గత ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిపై దాడి, టీడీపీ కేంద్ర కార్యాలయం, గన్నవరం టీడీపీ ఆఫీసుల్లో విధ్వంసానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు పలువురు నిందితులను అరెస్ట్ చేయించింది. ఈ క్రమంలోనే వైసీపీ ఫైర్‌బ్రాండ్ లీడర్ వల్లభనేని వంశీ అరెస్ట్ తప్పదంటూ ప్రచారం జరుగుతోంది. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై అల్లరి మూకల దాడి కేసులో వంశీని నిందితుడిగా చేర్చారు పోలీసులు. ఈ కేసులో ఇప్పటివరకు 15 మందిని అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే వంశీని కూడా అరెస్టు చేసేందుకు సిద్ధమవుతున్నారు.రెండుసార్లు గన్నవరం ఎమ్మెల్యేగా గెలిచిన వంశీ%ొ% 2019 ఎన్నికల్లో టీడీపీ తరఫున గెలిచి వైసీపీలో చేరారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఐతే టీడీపీ నుంచి వైసీపీలోకి వెళ్లిన వంశీ%ొ% వైసీపీ అధికారంలో ఉండగా టీడీపీ శ్రేణులను టార్గెట్‌గా చేసుకుని రాజకీయం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఆయన ప్రోద్బలంతోనే గన్నవరంలో టీడీపీ ఆఫీసుపై దాడి జరిగిందని పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఆయన అరెస్టు తప్పదనే ప్రచారం జరుగుతోంది.ఇదే సమయంలో చంద్రబాబు ఇంటిపై దాడి, టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడిపై ఆరోపణల్లో ఎదుర్కొంటున్న ఇతర వైసీపీ నేతలకు హైకోర్టులో ముందస్తు బెయిల్ లభించింది. ఆయా కేసుల్లో నిందుతులైన సజ్జల రామకృష్ణారెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్ తదితర వైసీపీ నేతలను ఈ నెల 16 వరకు అరెస్టు చేయొద్దని హైకోర్టు సూచించింది. కానీ, గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో వల్లభనేని వంశీకి ఎలాంటి ఉపశమనం లభించలేదు. దీంతో ఆయన అరెస్టు తప్పదనే ప్రచారం జరుగుతోంది.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ఎమ్మెల్యే వంశీ ఆచూకీ తెలియడం లేదు. ఆయన ఎక్కడున్నారనే విషయం ఎవరికీ తెలియకుండా గోప్యంగా వ్యవహరిస్తున్నారు. జూన్ 4న ఫలితాలు వస్తే ఆ మరునాడే వంశీ ఇంటిపై దాడి జరిగింది. ఆ సమయంలో ఇంట్లోనే ఉన్న వంశీ బయటకు కూడా రాలేదు. ఇక జూన్ 7న ఒకసారి బయటకు వచ్చిన వంశీ, ఆ తర్వాత ఎవరికీ కనిపించలేదు. ఆయన అమెరికా వెళ్లారా? హైదరాబాద్‌లో ఉన్నారా? అనేది పోలీసులు ఆరా తీస్తున్నారు.ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న వంశీ, అమెరికాలో వ్యాపారవేత్తగా స్థిరపడాలని భావించారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ మధ్యలో ఓసారి అమెరికా కూడా వెళ్లొచ్చారు. దీంతో ఆయన అమెరికా వెళ్లిపోయి వుంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఐతే వీసా ప్రక్రియ అంత త్వరగా పూర్తయ్యే అవకాశం లేనందున ఆయన హైదరాబాద్‌లోనే ఉండి వుంటారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ మాజీ ఎమ్మెల్యే వంశీపై చర్యలు తీసుకోవాల్సిందేనని ప్రభుత్వం పట్టుదలగా ఉండటంతో%ొ%. ఆయన కోసం ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి.ఐతే పోలీసులు తనను అరెస్టు చేయకుండా కాపాడాలని మాజీ ఎమ్మెల్యే వంశీ హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందంటున్నారు. గన్నవరం కేసులో తొలుత వంశీ పేరు లేకపోవడంతో ఆయన కోర్టుకు వెళ్లలేదని అంటున్నారు వంశీ అనుచరులు. ఐతే పోలీసులు అనూహ్యంగా గన్నవరం దాడి కేసులో 71వ నిందితుడిగా వంశీ పేరును చేర్చడంతో అంతా ఉలిక్కిపడ్డారు.

## జూలై 14వ తేది ఆదివారం లష్కర్ గూడ గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి రాక

### సభాస్థలి ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు

రంగారెడ్డి, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజికవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడ గ్రామానికి రానున్నారు. గౌడ కులస్థులకు భద్రతగా "కాటమయ్య రక్షణ కవచం" లను అందచేస్తారు. తరువాత వారితో కలిసి సహంపక్తి భోజనం చేస్తారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా కల్లు గీత కార్మికులకు భద్రత విషయంలో వారికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో ఏర్పాటు చేసిన భద్రత పరికరాలను అయన పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా సీఎం కార్యక్రమ ఏర్పాట్లను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక గారు పర్యవేక్షించారు. .నియోజికవర్గం లోని కల్లు గీత కార్మకుల సోదరుల భద్రత విషయంలో ప్రజా ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ కార్యక్రమం ఏర్పాటుచేసిందని గౌడ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనంత రెడ్డి..ఎల్బీ నగర్ డీసీపి చల్లా ప్రవీణ్ కుమార్..ట్రాఫిక్ ఏసీపీ నవీన్ రెడ్డి తో పాటు ఎక్సైజ్ అధికారులు..పోలీస్ రెవెన్యూ అధికారులు...గౌడ సంఘం పెద్దలు..కాంగ్రేస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## మార్చురీ వాహనాలకు అడ్డాగా మానుకోట ప్రెస్ క్లబ్

### మూతబడ్డ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ఎదురు చూస్తున్న జర్నలిస్టులు







మహబూబాబాద్, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

మహబూబాబాద్ పట్టణం లోని ప్రెస్ క్లబ్ నిరుపయోగంగా మూతపడి ఉండడంతో ప్రారంభోత్సవం కొరకు ఎదురు చూస్తున్న జర్నలిస్టులు ...?మహబూబాబాద్ లోని సీనియర్ జర్నలిస్టులు ముందు చూపుతో జర్నలిస్టుల భవిష్యత్తు నూ దృష్టిలో ఉంచుకొని , ప్రెస్ క్లబ్ అడ్డాగా వార్తల సేకరణ, కార్యచరణను ప్రారంభించుటకు ఎంతగానో శ్రమించి , స్థలాన్ని ఏర్పరచుకొని , ప్రెస్ క్లబ్ ను నిర్మించడం జరిగింది.మహబూబాబాద్ నూతనంగా జిల్లాగా ఏర్పడిన, గతంలో సీనియర్ జర్నలిస్టులు నిర్మించిన మహబూబాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ ఎక్కడి గొంగళి అక్కడే అనే మాదిరిగా, కార్యాచరణను ప్రారంభించే నేటి తరం (జర్నలిస్ట్ లు) వేరు , వేరు యూనియన్ల లొ ఉన్నత పదవులను అలంకరించిన యూనియన్ పెద్దలు వారి యొక్క స్థానాన్ని పదిల పరుచు కునేందుకు, కుంటి సాకులతో కాలాన్ని గడుపుతూ, ప్రెస్ క్లబ్ సమస్యను పట్టించుకునే పెద్ద మనుషులే కరువయ్యారు.మహబూబాబాద్ జిల్లాలోని మండలలలో స్థానిక జర్నలిస్టులు ప్రెస్ క్లబ్లు ఏర్పాట్లకు, జిల్లాలోని స్థానిక యూనియన్ల పెద్దలను ఆహ్వానించి వారి చేతుల మీదిగానే ప్రారంభోత్సవాలు జరుపుతున్న, మహబూబాబాద్ నూతన జిల్లాగా ఏర్పడి సుమారుగా 8 సంవత్సరముల కాలం గడుస్తున్నను, యూనియన్ల కు అతీతంగా , జిల్లా ప్రెస్ క్లబ్ కొరకు యూనియన్ల ఐక్యత లోపంతో మహబూబాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ ను పట్టించుకునే నాధుడు లేక ప్రెస్ క్లబ్ భవనం మూగబోయింది.అన్ని రంగాలలో యువత ముందుకు రావాలని పదేపదే పెద్దలు ఆశాభావం వ్యక్త పరుస్తున్న నేటి తరంలో జర్నలిజం అనే మక్కువతో నేడు యువత విలేకరులుగా ముందుకు వస్తూ జర్నలిజంలో కొనసాగు తుండగా, నూతనంగా విచ్చేసిన జూనియర్ విలేకర్లకు సీనియర్లు వారి యొక్క అనుభవాన్ని తెలియపరిచి సమాజం యొక్క సమస్యల పరిష్కారానికి , ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు ఉండేలా సీనియర్ జర్నలిస్టులు , తమ అనుభవాన్ని జర్నలిజం మీద మక్కువతో ఈ వృత్తిలోకి వస్తున్న యువతకు దిశా, నిర్దేశం సీనియర్ జర్నలిస్టు మాత్రమే చేయగలరు.మహబూబాబాద్ పట్టణంలోని జర్నలిస్టు యూనియన్ లు అనేకం ఉండడంతో, అ ఆ యూనియన్ల ఉన్నత పదవులను అలంకరించిన పెద్దల మధ్య ఐక్యత లోపంతో , మహబూబాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ యధావిధిగా కొనసాగించ కుండా, ఉన్న ప్రెస్ క్లబ్ నూతన బిల్డింగ్ నిర్మాణం కొరకు ఆలోచన చేస్తూ నిధుల కొరకు గత ప్రభుత్వ హయాంలో మానుకోట ఎం ఎల్ ఏ శంకర్ నాయక్, మంత్రి సత్యవతి రాథోడ్, ఎం ఎల్సీ తక్కేలపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ కవిత, మిగతా రాజకీయ నాయకులను ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన నిధులు (విడుదల) ఇవ్వమని కోరగా, చేస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగింది. ప్రెస్ క్లబ్ నూతన బిల్డింగ్ నిర్మాణం కొరకు కొంతమంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తాం అని చెప్పి నటువంటి హామీని ఐక్యత లోపంతో కోల్పోయాం. ప్రస్తుతం ప్రెస్ క్లబ్ స్థలం ఇరు వైపులా గవర్నమెంట్ హాస్పిటల్ అంబులెన్స్, మార్చురీ వాహనాలు , ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగుల వాహనాలు సైతం ప్రెస్ క్లబ్ ప్రాంగణంలోనే ఇష్టాను సారంగా నిలుపుతూ,

## కేయూలో తప్పిన ప్రమాదం

హన్మకొండ, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

కాకతీయ యూనివర్సిటీ పోతన గర్ల్స్ హాస్టల్ లో స్లాబ్ పై పెచ్చులు ఊడి కింద పడడం జరిగింది. అదృష్టం కొద్దీ ఆ రూంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇటీవల ఫ్యాను ఊడి మీద పడి ఒకరి తల పగిలిన ఘటన మరువక ముందే మరో ఘటన చోటుచేసుకుంది. అధికారులు హడావిడి చేశారు కానీ హాస్టల్ లో ఉన్న వారిని చేంజ్ చేసే ప్రయత్నం అయితే ఎవరు చేయలేదు. తరుచు ప్రమాదాలు జరుగుతున్న కాకతీయ యూనివర్సిటీలో ఎవరు పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏ భవనం పెచ్చులు ఊడి పడతాయా, ఎవరిపై ఫ్యాన్లు ఊడి పడతాయా అన్న భయంతో బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ హాస్టల్లో గడుపుతున్న పరిస్థితి వుంది. ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకులు స్పందించి కొత్త భవనాలను నిర్మించి విద్యార్థులకు అన్ని వసతులు ఉన్న భవనాలలోకి హాస్టల్స్ మార్చాలని విద్యార్థులు వేడుకుంటున్న పరిస్థితి కాకతీయ యూనివర్సిటీలో నెలకొంది. నగర కార్పొరేషన్ అధికారులు వర్షాకాలం నేపథ్యంలో పురాతన భవనాలు కూలి ప్రాణ నష్టం జరగకూడదనే ఉద్దేశంతో గత కొన్ని రోజుల క్రితం వాటి జాబితా సిద్ధం చేసి కూల్చివేయాలని సూచించారు.

## ఏపీ సీఈసిగా వివేక్ యాదవ్



విజయవాడ, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్షన్ కమిషనర్గా సీనియర్ ఐఏఎస్ అధికారి వివేక్ యాదవ్ నియమితులయ్యారు. కేంద్ర ఎన్నికల సంఘం.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వివేక్ యాదవ్ బాధ్యతలు తీసుకున్న తర్వాత.. ఆంధ్రప్రదేశ్ సీఈవో బాధ్యతల నుంచి ముఖేష్ కుమార్ రిలీవ్ కానున్నారు. అయితే, ఎంకే మీనాకు కీలక శాఖలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ముఖేష్ కుమార్ మీనా నేతృత్వంలోనే ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికలు జరిగిన విషయం విదితమే.. ఈ సమయంలో.. అనేక ఫిర్యాదులు ఆయన దృష్టికి వెళ్లాయి.. మరోవైపు.. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కీలక అధికారులతో పాటు.. భారీ స్థాయిలో ఐఏఎస్, ఐపీఎస్ల బదిలీలు కొనసాగుతున్నాయి.

## ఎస్టీబిఎల్ దివ్యక్షేత్రాన్ని దర్శించుకున్న వెంకయ్యనాయుడు

గాజువాక, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

గాజువాక షీలా నగర్‌లో ఉన్న ఎస్‌టిబిఎల్ తిరుమల బాలాజీ దివ్య క్షేత్రాన్ని మాజీ ఉపరాష్ట్రపతి. వెంకయ్య నాయుడు సందర్శించారు. అయనకు ఎస్టిబిఎల్ అధినేత గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు పూర్ణకుంభాలతో స్వాగతం పలికారు. తరువాత అయన ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. స్వామివారి తోమాల సేవలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ షీలా నగర్‌లో ఉన్న బాలాజీ మందిరాన్ని సందర్శించడం చాలా ఆనందంగా ఉంది ఈ ప్రాంతంలో ఇంత మంచి దేవాలయం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది . ప్రజలందరూ భక్తి భావంతో ఉండాలి అప్పుడే దేశం సుఖంగా ఉంటదని ప్రతిరోజు దేవాలయం సందర్శించడం వల్ల పాజిటివ్ ఎనర్జీ లభిస్తుందని మన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొనే ఉంటామని అన్నారు. దేవాలయాలు భజనలు పూజలు చేయడం వల్ల మానసిక ప్రశాంతత వస్తుంది. సర్పంచ్ అంతా మన కుటుంబం అనుకోవాలి ఆనందం ఉంటే అన్నిపల్లి బాగుంటాయి షేర్ అండ్ కేర్ .. అందరితో కలుసుకో ఇతరులతో పంచుకో అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి బి ఎల్ అధినేత గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు,.. ఎస్టిబెల్ ఎండి కృష్ణ.. మహేష్. 67వ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, 86 వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు, 87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్, గాజువాక నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు, భక్తులు పాల్గొన్నారు.

## తాడి క్వారీలో గ్రావెల్ మాఫియా నిజమే

### ఎం ఎస్ ఎం ఈ మాజీ డైరెక్టర్ నదియా



పరవాడ, జూలై 13 పీపుల్స్ మోటివేషన్

తాడి గ్రామంలోని క్వారీ సర్వే నంబర్ 116 లో కూటమి నాయకుడు సూరిబాబు అనే వ్యక్తి ప్రభుత్వం లీజుకి అప్పగించిన క్వారీ పర్మిషన్ ని దుర్వినియోగం చేస్తూ అక్రమ తవ్వకాలను కొనసాగిస్తున్నాడు అని ఎం ఎస్ ఎం ఈ మాజీ డైరెక్టర్ నదియా ఆరోపించారు.ఇటీవలే మైన్స్ డిపార్ట్మెంట్ వారు వచ్చి క్వారీని పరిశీలించుగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని అవకాశం ఇచ్చిన లీజులో కాకుండా అధిక మెటీరియల్ తవ్వడం వలన సోకాస్ నోటిస్ ఇవ్వడం జరిగింది అని పేర్కొన్నారు.గవర్నమెంట్ ఇచ్చిన పర్మిషన్ 116 ని లో ఉన్న మెటీరియల్ ముందే తవ్వేసి ఇప్పుడు ఆ పర్మిషన్ పట్టుకొని మొత్తం కొండంత అక్రమ తవ్వకాలను చేస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు అని అన్నారు పైగా ఇది తప్పు అని గ్రామస్తులు ఎవరైనా అడిగితే మీకు దిక్కున చోట చెప్పుకోండి నా ఇష్టం కొండంత నాదే ఎవడో వస్తాడు రమ్మనండి అంటూ గ్రామస్తుల్ని భయాందోళనకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు .ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వం లోకి మారి ఆ ఎమ్మెల్యేలు పేరు చెప్పుకొని వారికి కూడా చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఒకవైపు సోకాస్ నోటీస్ కి ఇష్యూ చేసిన తర్వాత కూడా ఏమాత్రం భయపడకుండా యధావిధిగా రోజుకి వందల కొద్ది ట్రిప్పుల్ని కొన్ని ప్రైవేటు కంపెనీలతో మెటీరియల్ తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారని వాపోయారు.స్థానిక మండల అధికారులు ఇలాంటివి అడ్డుకట్ట వేసే చర్యలు తీసుకోవాలని ప్రజల్లో నమ్మకం కలిగించే చర్యలు తీసుకోవాలని అన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# మమ్ముట్టితో జతకట్టిన నయనతార

మళయాళ మూవీలో తళుక్కుమననున్న తార






ఈ ఏడాది ప్రారంభంలో 'భ్రమయుగం'తో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఆకట్టుకున్నారు.ఆ చిత్రంతో మరోసారి తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకున్నారు. ఆ తర్వాత 'టర్బో' చిత్రంతో హంగామా చేశారు. ప్రస్తుతం మరో మూడు మలయాళ చిత్రాలతో బిజీగా ఉన్నారు. తాజాగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని పట్టాలెక్కించారు. మలయాళంలో ఆయన దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రమిది. మమ్ముట్టి నిర్మాణంలో తెరకెక్కుతోంది. ఇటీవల ఈ చిత్రం షూటింగ్ ప్రారంభించారు. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తోంది, మమ్ముట్టితో ఆమె నటిస్తున్న మూడో చిత్రమిది. గౌతమ్ మీనన్ ఎంచుకునే కథలు భిన్నంగా ఉంటాయి. ప్రేమకథలు తెరకెక్కించడంతో మాస్టర్ అయిన మీనన్ ఈసారి ఎలాంటి కథ ఎంచుకున్నారన్నది, నయన, మమ్ముట్టి జంట తెరపై ఎలా కనిపిస్తారనేది కూడా ఆసక్తికరంగా ఉంది.అనంత్ అంబానీ, రాధిక మర్చెంట్‌ల వివాహానికి హాజరయ్యారు నయనతార, విఘ్నేశ్ శివన్ దంపతులు. అక్కడ సంప్రదాయ దుస్తుల్లో మెరిశారీ జంట. ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు నయన్. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ప్రస్తుతం నయన్ చేతిలో తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో పది చిత్రాలున్నాయి.

## అంబానీ ఇంట పెళ్లి సందడి

స్టెప్పులేసిన సినీ, క్రికెట్ తారలు

ప్రముఖ పారిశ్రామివేత్త ముకేశ్ అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీవివాహం ఘనంగా జరిగింది. కుటుంససభ్యులు, బంధుమిత్రులు, సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన పలువురు అతిథుల సమక్షంలో వధువు రాధికా మర్చంట్ మెడలో అనంత్ అంబానీ మూడు ముళ్లు వేశారు. ఈ సందర్భంగా అంబానీ దంపతుల ఆనందానికి అవధులు లేవు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అతిథులతో కలిసి వాళ్లు డ్యాన్స్ చేశారు. సినీ, క్రీడా రంగాలకు చెందిన పలువురు తమ డ్యాన్స్‌తో అలరించారు. డీజే పాటలు, ప్రముఖుల నృత్యాలతో ఈ కల్యాణోత్సవా నికి వేదిక అయిన 'జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ సందడిసందడిగా మారింది. ఆ సందడికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడిలో వైరల్ అవుతున్నాయి. ఈ వేడుకకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ సెలబ్రిటీలంతా హాజరై సందడి చేశారు. రజినీ కాంత్, అమితాబ్ బచ్చన్, షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, రామ్ చరణ్, మహేశ్ బాబు, రణ్‌బీర్ కపూర్, సూర్య, ఎమ్ ఎస్ ధోనీ సహా పలువురు స్టార్స్ తమ ఫ్యామిలీతో కలిసి సందడి చేశారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన బరాత్‌లో స్టార్స్ అంతా మాస్ స్టెప్పులతో ఉర్రూతలూగించారు. రజనీకాంత్ నుంచి స్టార్ క్రికెటర్ ఎమ్ఎస్ ధోనీ వరకూ ప్రతి ఒక్కరూ బరాత్‌లో కాలు కదిపి ఆకట్టుకున్నారు. రజనీకాంత్, షారుక్ ఖాన్, అలియా భట్, ప్రియాంక చోప్రా, రణ్‌బీర్ కపూర్, ఎమ్ఎస్ ధోనీ సహా స్టార్సంతా ఉత్సాహంగా కాలు కదిపారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.



## లావుగా ఉంటే..పెళ్లి చేసుకోకూడదా ?

**నటి రోహిణి ఒకింత ఆగ్రహం**


తన గురించి వ్యక్తిగత విమర్శలు చేసిన ఒక సీనియర్ జర్నలిస్ట్‌ను ఉద్దేశించి నటి రోహిణి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏ విషయం గురించైనా మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. ఈమేరకు ఆమె ఇన్‌స్టాలో తాజాగా వీడియో షేర్ చేశారు. బర్త్‌డే బాయ్' ప్రమోషన్స్‌లో భాగంగా రేవ్ పార్టీ థీమ్‌తో ఒక ప్రాంక్ వీడియో చేశా. సోషల్‌మీడియాలో అది బాగా వైరల్‌గా మారింది. ఇది కేవలం ప్రమోషన్ మాత్రమేనని, నిజమైన రేవ్ పార్టీ కాదని చాలామందికి అర్థమైంది. ఆ వీడియోపై ఇటీవల ఒక సీనియర్ జర్నలిస్ట్ ఇచ్చిన ఇంటర్వ్యూ చూశా. ఏదైనా సంఘటన గురించి మాట్లాడేటప్పుడు అది నిజమా? కాదా? అనేది తెలుసుకొని మాట్లాడాలి. అంతేకానీ ఇష్టం వచ్చినట్లు కామెంట్స్ చేయకూడదు. నేను మందు తాగను. సినిమాల్లో భాగంగా కొన్ని సీన్స్‌లో అలా కనిపించినంత మాత్రాన బయట అలా చేస్తామా? వ్యక్తిగతంగాను కామెంట్స్ చేశారు. సర్జరీ కారణంగా నేను లావయ్యానని.. పెళ్లి చేసుకునే ఉద్దేశం తనకు లేదన్నారు. లావుగా ఉంటే పెళ్లి చేసుకోకూడదా? జర్నలిస్టులంటే నిజానిజాలను తెలుసుకొని ప్రజలకు సరైన సమాచారాన్ని అందించేవారు. ఏమీ తెలుసుకోకుండా వచ్చి ఇలా ఇంటర్వ్యూల్లో కూర్చొనేవాళ్లు కాదు. మీరెలా సీనియర్ జర్నలిస్ట్ అయ్యారో అర్థంకావడం లేదు. మీకు ఏమీ వర్క్ లేకపోతే ఇంట్లో విశ్రాంతి తీసుకోండి. ఏమీ తెలుసుకోకుండా ఇలా ఊరికే మాట్లాడకండి. మీరు పెద్దవారు కాబట్టి ఇంత మర్యాదగా మాట్లాడుతున్నా. మీ స్థానంలో వేరే ఎవరైనా ఉండుంటే నా సమాధానం మరోలా ఉండేది' అంటూ ఆమె సీరియస్ అయ్యారు. జబర్దస్త్ కామెడీ షోతో రోహిణి ఫేమ్ సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో యాక్ట్ చేస్తున్నారు. 'సేవ్ ది టైగర్స్' సిరీస్ నటిగా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది.



## ఛోళీకే పీఛే క్యాహై అంటూ..మాధురి స్టెప్పులు

బాలీవుడ్ బ్లాక్ బస్టర్ సాంగ్ 'చోళీ కే పీచే క్యా హై' గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 1993లో వచ్చిన ఖల్‌నాయక్ సినిమాలోని పాట ఇది. సంజయ్ దత్, మాధురీ దీక్షిత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం సూపర్ హిట్ అవ్వడమే కాకుండా అప్పట్లో సంచలనాలు సృష్టించింది. ఈ సినిమాలోని చోలి కే పిచే క్యా హే పాటకు మాధురీ దీక్షిత్, నీనా గుప్తా వేసిన స్టెప్పులు ఇప్పటికీ టాప్ స్థాయిలో ఉన్నాయి. చాలా రోజుల తర్వాత తన ఫేమస్ సాంగ్ 'చోళీ కే పీచే క్యా హై' పాటకు స్టెప్పులేసింది మాధురీ. అనంత్ అంబానీ వెడ్డింగ్ అనంతరం బారాత్ జరుగగా ఈ వేడుకలో చోలి కే పిచే క్యా హే, చోలి కే పిచే అంటూ డ్యాన్స్ చేసింది. మాధురీ వెనక టాలీవుడ్ హీరోయిన్ రాశీ ఖన్నా కూడా మాధురీతో పాటు కాలు కదిపింది. కాగా.. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింటా తెగ వైరల్ అవుతుంది.






# వేయికోట్ల క్లబ్బులో కల్కి

**ప్రభాస్ కర్ణుడి గెటప్ విడుదల**

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి' బాక్సాఫీస్ వద్ద తన జైత్రయాత్రను ఇంకా కొనసాగిస్తోంది. తాజాగా ఈ చిత్రం రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కర్ణుడి గెటప్‌లో ఉన్న ప్రభాస్ స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమా కేవలం 17 రోజుల్లోనే రూ.1000 కోట్ల మార్క్ టచ్ చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు ఇండస్ట్రీలో రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన చిత్రాలలో కల్కి మూడవ సినిమాగా నిలిచింది. ఇంతకుముందు ఈ రికార్డు బాహుబలి 2, ఆర్ఆర్ఆర్ పేరిటా ఉన్నాయి. యూనివర్సల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులు కొత్త అనుభూతిని పంచుతుంది. చాలా కాలం తరువాత థియేటర్లు ప్రేక్షకులతో కళ కళలాడ ుతున్నాయి. గత కొంతకాలంగా సినిమాలు లేక, సరైన కంటెంట్‌తో సినిమాలు రాక విసిగిపోయిన ప్రేక్షకులకు ఈ సినిమా కొత్త అనుభూతితో పాటు మంచి సినిమా చూశామన్న ఆనందాన్ని ఇచ్చింది. అందుకే ప్రేక్షకులు ఈ చిత్రానికి అత్యంత భారీ విజయాన్ని అందించారు. ముఖ్యంగా చిత్రంలో వున్న హాలీవుడ్ స్థాయి గ్రాఫిక్స్, విజువల్స్ చూసి, తెలుగు సినిమా స్థాయిని ప్రశంసిస్తున్నారు. దీంతో పాటు ఈ చిత్రానికి సమయం కూడా కలిసొచ్చింది. ఈ మధ్య కాలంలో ఇంతటి భారీ స్థాయి సినిమా రాకపోవడంతో పాటు సినిమాకు లాంగ్ వీకెండ్ అడ్వాంటేజీగా మారింది. సినిమాలో కీలకంగా వున్న బుజ్జి కారు, ఇలా సినిమాలో పాటు చిన్నపిల్లల నుండి పెద్ద వాళ్ల వరకు అలరించే అంశాలు ఈ చిత్రంలో వుండటం కూడా మరో కారణం.

## 2న విడుదలవుతున్న తిరగబడరసామీ..మూవీ

రాజ్‌తరుణ్ వివాదంతో సర్వత్రా ఉత్కంఠ

రాజ్ తరుణ్, దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి కాంబినేషన్ లో వస్తున్న 'తిరగబడరసామీ' విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా ఆగస్ట్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రాజ్ తరుణ్ సరసన వివాదాస్పద నటి మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం ప్రచార వీడియోలు ఈమధ్యనే విడుదలయ్యాయి, సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతున్నాయి కూడా. రాజ్ తరుణ్ ప్రియురాలు అని చెప్పకుంటున్న లావణ్య కారనంగా ఇప్పడు వీరిద్దరి మధ్య ఎఫైర్ పోలీస్ స్టేషన్లు, కేసుల దాకా వెళ్లింది. ఈ కేసు ఇప్పడు దర్యాప్తులో వుంది. లావణ్య తన ఫిర్యాదులో, రాజ్ తరుణ్ కి ఈ 'తిరగబడరా సామీ' సినిమాలో నటించిన కథానాయకురాలు మాల్వి మల్హోత్రాకు మధ్య సంబంధం వుంది అని ఆరోపించింది. ఆధారాలు కూడా పోలీసులకి ఇచ్చినట్టుగా తెలిసింది. అయితే ఇదే సమయంలో రాజ్ తరుణ్, మాల్వి మల్హోత్రాలు నటించిన ఈ సినిమాని ఆగస్ట్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చెయ్యడానికి నిర్వాహకులు సన్నద్ధం అయ్యారు. రాజ్ తరుణ్, మాల్వి మల్హోత్రా ఈ ఇద్దరూ ఇప్పడు వివాదంలో ఉండడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఆ వివాదం ఈ సినిమాకి ప్లస్ అవుతుందా, లేక మైనస్ అవుతుందా అన్న చర్చ నడుస్తోంది. ఈ సినిమాలో ఇంకో కథానాయకురాలి మన్నారా చోప్రా కూడా వుంది. దర్శకుడు ఏఎస్ రవికుమార్ చౌదరి చాలా సంవత్సరాల తరువాత ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇంతకు ముందు అతను 'యజ్ఞం', 'వీరభద్ర', 'ఆటాడిస్తా', 'పిల్లా నువ్వులేని జీవితం' లాంటి సినిమాలు చేశారు. ఇప్పడు చాలా విరామం తరువాత 'తిరగబడరా సామీ' అనే ఈ సినిమాకి దర్శకత్వం వహించి ఆగస్టు 2వ తేదీన వస్తున్నారు.





Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com